

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 10 జనవరి 2025 | పేజీలు 16

## ఆ అధికారిణి తీరు
# మామూలుగా లేదండోయ్..

విధి నిర్వహణలో జిల్లాలో ఉన్నతాధికారులు కింది స్థాయి అధికారులు తప్పులు చేస్తే వారిలో మార్పుకై మెమోలు ఇవ్వడం, శాఖపరమైన చర్యలు తీసుకోవడం, వారిపై సస్పెన్షన్ విధించడం జరుగుతోంది. జిల్లా స్థాయి ఉన్నతాధికారిణినే ముడుపుల కోసం కింది స్థాయి సిబ్బందిని ముప్పుతిప్పలు పెడుతోందన్న ఆరోపణలు కోకొల్లలుగా విన్పిస్తున్నాయి.

సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్

హాస్టళ్లకు ఇన్‌చార్జ్‌ల నియామకంలో లక్షల్లో వసూళ్లు !!

- హాస్టల్‌వార్డెన్లకు మెమోలు...ఆపై వసూళ్లు
- బదిలీల జీఓ లేకున్నా కూడా ముడుపులిస్తే హాస్టల్ వార్డెన్ల బదిలీలు
- వారాంతంలో అధికారిణికి నాన్‌వెజ్‌తోపాటు పండ్లు, వార్డెన్లు సరఫరా చేయాలంటా!
- ఉన్నతాధికారిణి తీరుపై వార్డెన్లు ఆందోళన
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఇలాఖాలోనే అవినీతి.. ఆరోపణలు



ఆ అధికారిణి ఆగ్రహానికి గురి కాకుండా కింది స్థాయి ఉద్యోగులు సర్దుకుపోవడం లేదని, ముడుపులు ఇచ్చుకోవడమే వారు వంతుగా ఉందని ఆరోపణలు బలంగా ఉన్నాయి. సదరు ఉన్నతాధికారిణి ఎలావుందంటే.. కంచే చేనును మేసే విధంగా తయారైంది. వివరాల్లోకి వెళ్తే.. శ్రీసత్యసాయి జిల్లా బీసీ డబ్ల్యూఓ అధికారిణి వసూళ్ల పర్వంతో కిందిస్థాయి అధికారులు బెంబేలెత్తిపోతున్నారని ఆరోపణలు తీవ్రంగా విన్పిస్తున్నాయి. ఆ అధికారిణి పొరుగు సేవలు (కాంట్రాక్ట్) ఉద్యోగి ద్వారా వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ హాస్టల్ నందు విధులు నిర్వహించాల్సిన కాంట్రాక్ట్ ఉద్యోగి, మేడం వద్దకు చేరారు. అప్పటి నుండి జిల్లాలోని పలు హాస్టళ్లకు వార్డెన్లు లేరని, ఇన్‌చార్జ్ హాస్టల్ వార్డెన్ల నియామకానికై లక్షల్లో వసూలు చేసినట్లు వార్డెన్ల ఆరోపణగా ఉంది. ప్రస్తుతం వార్డెన్ బదిలీలకు సంబంధించి ఎలాంటి జీఓలు లేకపోగా.. కానీ అధికారిణికి ముడుపులు తీసుకొని బదిలీలు చేపట్టినట్లు తెలిసింది. అలాగే వారంతంలో

02



### రోడ్డు సమస్యలు
# లేకుండా చేస్తాం

ఇప్పటికే అన్ని మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి

**రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**పేరూరు చెరువుపై మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తాం**

రామగిరి మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం, నసనకోట పంచాయతీ, ముత్యాలంపల్లి గ్రామం నుంచి వెంకటాపురం వరకు జరుగుతున్న పనుల్ని పరిటాల శ్రీరామ్ తో కలసి ఆమె పరిశీలించారు. సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో 75లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనుల్ని చేపట్టారు. ఇప్పటికే పనులు దాదాపుగా పూర్తైన నేపథ్యంలో రోడ్డు నాణ్యతను వారు పరిశీలించారు. అలాగే

మిగతా 2లో



తిరుపతి ఘటన నేపథ్యంలో
# డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు

బాలక్రిష్ణ అభిమాన సంఘాలతో కలిసి ప్రకటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**తిరుపతిలో 6మంది భక్తులు మృతి చెందడం చాలా బాధాకరం.. దగ్గుపాటి**

**దూర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు క్షమించాలి.. గౌస్‌మొహిద్దీన్**

**ఈవెంట్ జరగలేదన్న బాధ కంటే తిరుపతి ఘటన ఇంకా బాధాకరం.. జగన్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలో గురువారం సాయంత్రం జరగాల్సిన సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దైంది. ఈ మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో

మిగతా 3లో

వైకుంఠ ఏకాదశి రోజున...
### జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

**భక్తుల రద్దీకి అనుగుణంగా బందోబస్తు విధుల కోసం పోలీసు సిబ్బంది కేటాయింపు**



- దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా... ప్రత్యేక పోలీసు బృందాలు మొహరింపు
- పిల్గ్రిమ్ మొబైల్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేసేలా ప్రణాళికలు

జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి రోజైన శుక్రవారం... జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. దేవాలయాలు, పరిసరాలలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఆయా పోలీసులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా

మిగతా 2లో

నిరుద్యోగ యువతకు
# విరివిగా రుణాలు అందజేయాలి..

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎంఎస్ ఎంఈ సర్వే పనులు వేగవంతం చేయాలని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రుణ సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ డిఐఈపిసి) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహనిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కేటాయించిన ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని, పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటి వరకు పరిశ్రమల శాఖ తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు నిర్దిష్ట గడువులోగా మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్‌లో

మిగతా 3లో

## రాష్ట్రోపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**పామిడి, మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మార్పీ భవనంలో గురువారం సాయంత్రం ఏపీఎంఎస్ ఎట్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు అనవసరమైన యాప్లను తొలగించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సీపీఎస్ను రద్దు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న డీఏ, ఏపీజీఎస్ఐ, పీఎఫ్, సరెండర్ లీవ్ బకాయలను, మధ్యంతర భృతిని, పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు వై రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీ చంద్రశేఖర్, అదనపు ప్రధాన కార్యదర్శి ఏ నాగభూషణం, సీనియర్ ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యా యులైన డీ కుళ్లాయప్ప, ఉపాధ్యాయులు రామాంజనేయులు, గోవిందరెడ్డి, శ్రీనివా సులు, రూపబవాణి, రాణి సంయుక్త, ధనలక్ష్మి, సుభాషిణి, రోజు మేరీ తదితరులు పాల్గొన్నారు.

# మాటతీరు మార్చుకో!

### పుట్లూరు ఈవోఆర్డీ జిలాన్ పై ఎమ్మెల్యే ఆగ్రహం

**పుట్లూరు, మేజర్ న్యూస్ :** మాటతీరు మార్చుకొని ప్రజాసమస్యలపై దృష్టి సారించి సమస్యలు పరిస్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పుట్లూరు ఈవోఆర్డీ జిలాన్ బాషాపై సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆగ్రహం వ్యక్తంచేశారు. విలేకరులను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా గాండ్లపాడు సమీపంలో నిర్మిస్తున్న గోడౌన్ విషయంలో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఓపంచాయతీ కార్యదర్శి,ఈవోఆర్డీ లపై ఎమ్మెల్యే కార్యాలయంలో ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా అధికారులు విధులు నిర్వహిస్తే సహించేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. వివిధ ఆరోపణలపై విచారణ చేయాలని ఎంపీడీఓను ఆదేశించినట్లు తెదేపా నాయకులు తెలిపారు.

### ఔదార్యాన్ని చాటుకున్న డాక్టర్ ఎండి నాగభూషణం..
### కోటి సాయి విద్యార్థినికి సివిల్స్ మెటీరియల్ కు రూ పదివేలు వితరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఎవరు ఆపదలో ఉన్న తనకు తెలిసిన వెంటనే ఆపన్న హస్తం అందించే ఎండి నాగభూషణం మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గురువారం కోటి సాయి లత అనే విద్యార్థిని సివిల్స్ ప్రిపేర్ అవుతున్నందుకు మెటీరియల్ కోసం కే.హెచ్ ఫౌండేషన్ తరపున డాక్టర్ ఎండి నాగభూషణం రూ 10,000 ఆర్థిక సహాయం అందించారు. పేదరికంలో ఉన్న పట్టుదలతో ఐఏఎస్ కావాలని దృఢ సంకల్పంతో విద్యార్థిని సాయిలత కే.హెచ్ ఫౌండేషన్ ను ఆశ్రయిం చడంతో వెంటనే స్పందించిన ఎండి నాగభూషణం తన వంతు సహకారం అందించారు. సాయి లతకు మరికొంతమంది ప్రోత్సాహం అందిస్తే ఆమె మంచి ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ ఎండి నాగభూషణంకు ఈ సందర్భంగా కోటి సాయిలత కృతజ్ఞతలు తెలిపింది.

### జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

▸▸ మొదటి పేజీ తరువాయి

బందోబస్తు విధుల కోసం పోలీసు సిబ్బందిని కేటాయించామన్నారు. భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసుకునే విధంగా దేవాలయ కమిటీలకు సూచించామన్నారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్, క్యూ మెయింటేనెన్స్ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాలయాలు, పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. గస్తీ పెంచామన్నారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేయనున్నారని తెలిపారు.

# నేడు వరిగడ్డి వేలం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్ర కార్యాలయంలో నేడు 10వ తేదీన వరిగడ్డిని బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఫామ్ ఏడిఏ నారాయణ నాయక్ తెలిపారు. ఎస్ ఎస్ ఎం పి డి పొలంకు చెందిన ఖరీఫ్ 2024 సీజన్ కు సంబంధించిన 140 ఎకరాల వరిగడ్డిని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అందరి సమక్షంలోన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొన్న దలుచినవారు అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ ఎస్ ఎం ఎఫ్ సేల్స్ ప్రొసీడ్స్ పేరున లక్ష రూపాయలు బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్ మాత్రమే కార్యాలయానికి సమర్పించి వేలం పాటలో పాల్గొనవచ్చని ఏడిఏ నారాయణ నాయక్ తెలిపారు.

# గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్డు, పండ్లు లాంటివి ఆహారంగా తీసుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు, మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గుర్తు చేశారు. సిహెచ్ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ఎలాంటి రక్తహీనత లోపాలు రాకుండా సరైన పోషకాహారం తీసుకోవాల న్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ చలికాలంలో గర్భవతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వెచ్చటి దుస్తులు ధరించాలని, చర్మ సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నీటిని అధికంగా తాగాలని, వ్యాయామం చేస్తే



మేలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీ రాకుండా చూడాలని, అయోడిన్ కలిగిన ఉప్పు భోజనంలో వాడాలని చెప్పారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అలాంటివి ప్రోత్సహించరాదని తెలిపారు. హాజరైన గర్భవతులు, వారి సహాయకులకు రాకెట్ల మాజీ సర్పంచ్ వారి కుటుంబ సభ్యులు వారి తల్లి ముత్తులూరు వెంకటమ్మ వర్ధంతి సందర్భంగా భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పి, స్టాఫ్ నర్సులు, ఎల్టి ఫార్మసీ సిబ్బంది, గ్రామస్తులు డి నాగరాజు, మాజీ ఎంపీటీసీ బి. శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ముత్తులూరు అశోక్ కుమార్, నరసింహులు, సునీల్, అనిత, అనూష పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**పామిడి, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు గురువారం ఎంపీడీఓ తేజోత్స్న ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో హాజర వ్వాలన్నారు. ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

### నేటి నుంచి బెలుగుప్ప మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో పల్లె పండుగ వారోత్స వాలు శుక్రవారం నుంచి రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో సూర్య ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పల్లె పండుగ వారోత్స వాలు శుక్రవారం బెలుగుప్ప, ఆవులన్న, ఎర్రగుడి గ్రామాలలో శనివారం అంకంపల్లి గ్రామపంచాయతీలలో మిని గోకుల్ షెడ్ లు ప్రారంభ కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు.

### ఆ అధికారిణి తీరు
# మామూలుగా లేదండోయ్..

▸▸ మొదటి పేజీ తరువాయి

హాస్టల్ వార్డెన్లు, ఇతర ఉద్యోగులు ఆ అధికారిణి ఇంటికి నాన్వెజ్తో పాటు పండ్లను తీసుకెళ్లాలని, లేనిపక్షంలో వారిపై మేడం దర్పం ప్రదర్శించి ఇబ్బందులు పాలు చేస్తారని వార్డెన్ల ఆరోపణ. ఇటీవలే ఓ ఉద్యోగి సదరు అధికారిణి కోసం నాన్వెజ్ను బస్సులో పెట్టి, సదరు పొరుగు సేవ ఉద్యోగికి ఫోన్ చేసి, మెడంకి ఇవ్వండని బస్ఫోటోను తీసి వాట్సప్ ద్వారా సెండ్ చేసినట్లు తెలిసింది. అలాగే జిల్లాలోని దాదాపు 40 హాస్టల్ వార్డెన్లకు అధికారిణి మెమోలు ఇచ్చిందని, ఆపై ఒక్కో వార్డెన్ చేత రూ. 30వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. మడుపుల ఇచ్చే విషయంలో మడకశిరకు చెందిన ఓ వార్డెన్ నిరాకరించారని, మేడంగారి ఆగ్రహానికి గురై.. ఆపై రూ. 30వేలు చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ధర్మవరం పట్టణంలోని ఇద్దరు వార్డెన్లు ఉన్నతాధికారిణి చెప్పినట్లు తలూపుతున్నారని, వారి హాస్టళ్ల వైపు కన్నెత్తి కూడా చూడరని తెలిసింది. హిందూపురంలోని ఓ హాస్టల్ వార్డెన్ ఉన్నతాధికారిణి కోటరీలో కీలకంగా మారి వసూళ్లు, ముడుపుల పర్వంలో పెత్తనం చెలాయిస్తున్నారని బహిరంగా విన్పిస్తోంది. అలాగే నంబులపూలకుంటలో ఓ హాస్టల్ వార్డెన్ అవినీతికి పాల్పడిన ఉదంతం వెలుగులోకి రాగా,విచారణకు వచ్చిన అధికారి అవినీతికి పాల్పడింది నిజమే అని నివేదిక ఇచ్చారని, కానీ ఆ వార్డెన్పై నేటికీ ఉన్నతాధికారిణి చర్యలు తీసుకోలేదని, ముడుపుల కారణంగానే చర్యలు తీసుకోలేదని కదిరి డివిజన్ పరిధిలోని వార్డెన్లు బహిరంగంగా చర్చించుకొంటున్నారు. మేడంకు వార్డెన్ల అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడి వద్ద రూ. 2.50లక్షలు వసూలు చేసిందని, లోలోపల ఈ విషయం రచ్చకు దారి తీయడంతో వార్డెన్ల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పంచాయతీ చేసి రూ. 50వేలు ఇప్పించారని, మిగిలిన డబ్బులు ఇవ్వాలని కోరితే..ఆపై బెదిరింపులకు గురిచేసినట్లు ఆయన పలువురి వద్ద వాపోయినట్లు తెలిసింది. ఉన్నతాధికారిణి అవినీతి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును పీఎస్యూ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్కు సైతం ఫిర్యాదు చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి అయిన సవితమ్మ ఇలాకాలోనే.. జిల్లా స్థాయి అధికారిణి అవినీతి, ముడపుల వ్యవహారం జిల్లా పరువు పోతోందని పలువురు ఉద్యోగులు వాదనగా ఉంది. జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్లు ఆ అధికారిణి వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రోడ్డు సమస్యలు లేకుండా చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి



ముత్యాలంపల్లి గ్రామంలో కీ శే పరిటాల రవీంద్ర గారు నిర్మించిన కమ్యూనిటీ భవణానికి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. ఎగువపల్లి నుంచి పి.ఆర్.కొట్టాల వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు గురైన నేపథ్యంలో దాదాపు 2.70కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతున్నట్టు పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న చెరువును వారిరువురు స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. బోయలు, కురుబలు, ముస్లింలు, బలిజలు తమ ఆరాధ్యంగా ఉన్న వాల్మీకి, కనకదాసు, టిప్పు సుల్తాన్, శ్రీకృష్ణదేవరాయలు, అంబేద్కర్ విగ్రహాల్ని ఏర్పాటు చేయాలని పరిటాల శ్రీరామ్ గారిని, ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. అలాగే పార్క్ తరహాలో అభివృద్ధి చేస్తే చిన్న పాటి పర్యాటక కేంద్రంగా ఉంటుందన్నారు. దీనిపై పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గ్రామాల్లో రోడ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా చాలా ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని.. ప్రధాన్యత వారిగా పనులు చేపడుతామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతమే లక్ష్యం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి అధికారులు తమ వంతు కృషి చేయాలని, ఇందుకు రైతులు తమ తోడ్పాటు అందించాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉరవకొండ ప్రాథమిక వ్యవసాయ సహాయ సంఘంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శ్రీనివాస్ సహకార సంఘాల బలోపేతానికి అవసరమైన విధివిధానాలపై రైతులకు దిశా నిర్దేశం చేశారు. సంఘం పర్యవేక్షణలో అధికారులు బాధ్యతగా ఉండాలని తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని, రుణాలను సక్రమంగా వసూలు చేసి మొండి బకాయిలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరపతి సంఘాలు అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు కొని వాటిని గోదాముల్లో నిల్వ చేయాలని, ఆశించిన మార్కెట్ ధరకు వాటిని అమ్మితే లాభాలు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకులను పరపతి సంఘాలు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. క్లస్టర్ పరిధిలో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటుచేసి వాటిలో పంటల ఉత్పత్తులను నిల్వ చేసి అధిక ధరలకు అమ్మితే లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. దీంతో వ్యవసాయ పరపతి సంఘం లాభదాయకంగా ఉంటుందని గుర్తు చేశారు. ముఖ్యంగా పరపతి సంఘాల్లో కంప్యూటర్ యిజేషన్ మెరుగుపరిస్తే మరో నలుగురికి ఉపాధి అవకాశం దక్కుతుందన్నారు. రైతుకు సహకార వ్యవస్థ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఎం ఆర్. రవి, అనంతపురం ఏ డి సి సి బ్యాంక్ చీఫ్ మేనేజర్ కృష్ణారెడ్డి, సీఈవో మహమ్మద్ గౌస్, జూనియర్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్ , రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

### ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం

### భోగిమంటలు వేసి సిబ్బందిచే జానపద నృత్యం



బెళుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రభుత్వ వైద్య సిబ్బందిచే ముగ్గులు పోటీలు నిర్వహించారు. వారు వేసిన రంగోలితో నింపిన ముగ్గులు పలువురుని ఆకట్టుకున్నాయి. మొత్తంగా 15 ముగ్గులు వేయడం జరిగిందని, ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి గంగవరం ఏఎన్ఎం భారతి, సునీత సిహెచ్ఓ గెలపొందారు. ద్వితీయ బహుమతి బెలుగుప్ప బి2 మౌనిక ఏఎన్ఎం, జయాభాయి ఆశా వర్కర్ గెలపొందారు. తృతీయ బహుమతి తగ్గుపర్తి నిఖిత పెద్దక్క గెలపొందగా వీరికి డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరము భోగి మంటలను వేసి భోగి మంటలు చుట్టూ వైద్య సిబ్బంది జానపద నృత్యం చేయడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బందిచే రకరకాల పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట రమణ, విజయకుమార్, వసంత, సరోజ, ఫార్మసిస్ట్ రాంబాబు, స్టాఫ్ నర్స్ నారాయణమ్మ, ఏఎన్ఎంలు, మేల్ అసిస్టెంట్లు, సిహెచ్ వోలు, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఘటన నేపథ్యంలో డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

పాటు అభిమాన సంఘం నాయకులు గౌస్ మోద్దీన్, జగన్, శ్రీధర్ రాయల్ ఈ విషయాన్ని ప్రకటించారు. గురువారం ఉదయం ప్రీ రిలీజ్ ఈవెంట్ స్థలం వద్దకు ఎమ్మెల్యే దగ్గుపాటి తో పాటు అభిమాన సంఘాలు, ఇతర టిడిపి నాయకులంతా వచ్చి ఈ ప్రకటన చేశారు. తిరుపతి ఘటన నేపథ్యంలో హీరో బాలకృష్ణతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎంతో భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయని... అయితే తిరుపతి ఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు చేసినట్లు తెలిపారు. తిరుపతి ఘటనలో ఆరు మంది భక్తులు చనిపోవడం చాలా బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి బాధాకరమైన పరిస్థితుల్లో సినిమా ఈవెంట్ రద్దు చేసుకున్నట్లు ఆయన వివరించారు. సినిమా రిలీజ్ తర్వాత మరో కార్యక్రమం గురించి త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటిస్తుందని తెలిపారు. అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఎక్కడికక్కడ ఆగిపోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మోద్దీన్ మాట్లాడుతూ.. అనంతపురంలో జరగబోయే ఈవెంట్ కోసం కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశామన్నారు. అయితే ఇంతలోనే తిరుపతి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభిమానులు క్షమించాలని ఆయన అన్నారు. అభిమానులు ఎవరు అనంతపురం రావద్దని గౌస్ మోద్దీన్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు జగన్ మాట్లాడుతూ హీరో బాలకృష్ణ సినీ కెరియర్ కు 50 ఏళ్లు పూర్తయిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయన్నారు. బాలకృష్ణ హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమా వస్తుండడంతో అభిమానుల్లో చాలా సంతోషం ఉండేదని అన్నారు. అందుకే అనంతపురంలో ఈవెంట్ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఓవైపు పోలీసులు, మరోవైపు అభిమాన సంఘం నాయకులు, ఇంకో వైపు చిత్ర యూనిట్ పెద్ద ఎత్తున ఈవెంట్ కోసం ఏర్పాట్లు చేశారన్నారు. కానీ ఇంతలోనే తిరుపతి ఘటన జరగడంతో బాలకృష్ణ ఈవెంట్ ను రద్దు చేస్తున్నట్లు చెప్పారన్నారు. ఈవెంట్ రద్దైన విషయం కంటే తిరుపతిలో జరిగిన ఘటన చాలా బాధ కలిగించిందని జగన్ అన్నారు. బాలకృష్ణ లోకేష్ ఎంతో గొప్ప మనసుతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారని.. బాలకృష్ణ ఎంతో దైవభక్తి గల వ్యక్తని జగన్ గుర్తు చేశారు. మరోసారి అనంతపురంలో ఇలాంటి ఈవెంట్ జరుగుతుందని.. అభిమానులు ఎవరు నిరుత్సాహ పడవద్దని సూచించారు. త్వరలోనే అనంతపురంలో మరో భారీ ఈవెంట్ నిర్వహిస్తామని జగన్ వెల్లడించారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, టిడిపి రాష్ట్ర నాయకులు గడ్డం సుబ్రమణ్యం, బుగ్గయ్య చౌదరి, గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి నాయకుడు రాంప్రసాద్, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు చిరంజీవి టిడిపి నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు విరివిగా రుణాలు అందజేయాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

పెండింగ్‌లో ఉన్న 10 పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పరిశ్రమల స్థాపన కోసం సంబంధిత విభాగాల నుండి 3994ఆమోదాలు/అనుమతుల జారీ కోసం వ్యవస్థాపకులు దరఖాస్తు చేసుకున్నారు. 3994లో 3883 ప్రతిపాదనలు సమర్థులైన ఆంథూరిటీలచే ఆమోదించబడ్డాయని, 51 తిరస్కరించబడ్డాయన్నారు. ఎస్ఎల్ఏ పరిధిలో 10 ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. డిపార్ట్‌మెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, ఆధ్వర్యంలో ఏపీపీసీబీ – 10 పెండింగ్ లో ఉన్నాయని వాటిని జనవరి 31వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భజల విభాగంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అర్హత జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించి రాయితీల్లో ఎలాంటి పెండింగ్ లో పెట్టుకోకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తెలిపారు. వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, జీఎస్టీ రాయితీ, పవర్ రాయితీ కల్పించడం జరిగిందని కమిటీలో ఆమోదించడం జరిగిందని పీఎంఈ జిబి కింద జిల్లాలోని బ్యాంకులు మంజూరు చేసి మార్జిన్ మనీ కోసం పెట్టిన క్లైములను కేవీఐసి వారు వెంటనే విడుదల చేయాలన్నారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పీఎంఈజీపి యూనిట్ల వారికి మూడవ పార్టీ పరిశీలించి మార్జిన్ మనీ పరిశ్రమల వారికి విడుదల చేయవలసి ఉందని తెలిపారు. పీఎంఈజీపి పథకంలో నిరుద్యోగులైన యువతను ప్రోత్సహించి పరిశ్రమలు స్థాపించడానికి 20 లక్షల నుంచి 50 లక్షలు రూపాయలు వరకు కేంద్ర ప్రభుత్వం రుణ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంపై నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రమణ కుమార్, డిపిఓ సమత, కమిషనర్ ప్రహల్లాద, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , నాబార్డ్ ప్రతినిధి అనురాధ. కమిటీ సభ్యులు సుదర్శన్, చేనేటి అసనాపురం, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు : కూడేరు సీఐ రాజు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట ఆడితే చట్ట పరంగా చర్యలు తప్పవు అని సీఐ రాజు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వాహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సీఐ రాజు సూచించారు. కోడీ పందేలు, పేకాట, గుండాట, హెడ్ అండ్ టైల్ ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు ׀కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100/112 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని తెలిపారు.

## 'పది' పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి

### మండల విద్యాశాఖ అధికారి-2 తిమ్మప్ప



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షలు అంటే విద్యార్థులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ఆత్మవిశ్వాసంతో చదివితే ఉత్తమ ఫలితాలు సొంతం చేసుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం వెంకటాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థుల 100 రోజుల స్టడీ అవర్స్ ని విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప పరిశీలించారు. ప్రధాన పరీక్షల సన్నద్ధతకు పదో తరగతి విద్యార్థులు అనుసరించాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. పబ్లిక్ పరీక్షలు అంటే తొలుత విద్యార్థుల్లో భయం ఆందోళన వీడాలన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై తమ దృష్టిని పదును పెట్టాలన్నారు. గణితం అంటే భయం పోవాలని, దానిపై మక్కువ పెంచుకుంటే గణితంలో రాణించడం సులభమే అని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో భాగంగా వంద రోజుల స్టడీ అవర్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు.. పాల్గొన్న తహసిల్దార్, ఎంపీడీవో



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, విద్యాశాఖ అధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 90మంది విద్యార్థులు పాల్గొని 20 ముగ్గులను వేసి రంగవల్లిని నింపడం జరిగింది. ఆ ముగ్గులోని వేసిన కలర్స్ కు ఒక్కొక్క కలర్ ఎందుకేసారో తహసిల్దార్ కు విద్యార్థులు వివరించడం అధికారులను ఆకట్టుకుంది. విద్యార్థులు వేసిన 20ముగ్గులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ భాగాలలో గెలుపొందిన వారికి తహసిల్దార్ షర్మిల చేతులమీదుగా బహుమతులను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రుద్రయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు కేజీబీవీలో మిషన్ శక్తి కిశోర వికాసం కార్యక్రమం



కూడేరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కేజీబీవీ మరియు జడ్పీ హై స్కూల్లో గురువారం రోజున మిషన్ శక్తి కిషోరి వికాసంలో భాగంగా కౌమార దశలో ఉన్న బాలికల కోసం తనను తాను బలోపేతం చేసుకోవడం (స్ట్రెంతెనింగ్ సెల్ఫ్)కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ బి వినూత్న ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సొసైటీలో జరుగుతున్న దారుణాలన్నింటి గురించి బాలికలకు వివరిస్తూ వాటిపై అవగాహన కల్పిస్తూ వారి స్వీయ రక్షణపై అమ్మాయిలు తనకు తాను ఎలా రక్షించుకోవాలని అనే అంశాలపై వీడియో ద్వారా మరియు కరాటే ద్వారా నాటిక ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉరవకొండ ఐసిడిఎస్ సీడీపీఓ మరియు ఏసీడీపీఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి, ఎల్లమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, 1098 సిబ్బంది మరియు ఆర్డిటి కళాజాత బృందం పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శ్రీ సంగమేశ్వర స్కూల్లో సంక్రాంతి సంబరాలు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు గురువారం చాలా ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణంలో విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు, విజేతలకు బహుమతులు అందించారు. భోగి మంటలు వేశారు, పిల్లలకు హరిదాసు వేషం వేయించి పాటలు పాడించారు. పిల్లలందరూ సాంప్రదాయదుస్తులు ధరించి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లోకనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 33కోట్ల దేవతల ఆశీస్సులు పొందే అరుదైన రోజు... నేడు ముక్కోటి వైకుంఠ ఏకాదశి



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం అంతర్గంగా గ్రామంలో పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో నేడు ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఉత్తరద్వారా దర్శనం చేసుకోవడం ద్వారా 33 కోట్ల దేవతల ఆశీర్వాదం దొరుకుతుందని తెలిపారు. ఈరోజు ఉదయం ఐదు గంటల నుండి ఉత్తర ద్వారం దర్శనం అనుమతి ఉంటుంది అని తెలిపారు.

## శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల పోటీలలో గెలుపొందిన తల్లులకు బహుమతుల ప్రదానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్పలోని శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ షర్మిల,టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు తిప్పయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లులకు ముగ్గుల పోటీ నిర్వహించారు, భోగి మంటలు వేసి గాలిపటాలు ఎగరవేశారు. తహసిల్దార్ షర్మిల చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో మర్యాదను, గౌరవాన్ని కుటుంబాల పట్ల ప్రేమ అభిమానాలను తెలియజేస్తాయని, తెలుగువారి సాంప్రదాయాలను, సంక్రాంతి పండుగ అంటేనే రైతులకు, ఆడపడుచులకు ఎంతో ఇష్టమన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన తల్లులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహిళా సమాఖ్య కార్యదర్శి నియామకం



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం (ఏపీ) సిపిఐ మహిళ సమాఖ్య కార్యదర్శిగా గుత్తికి చెందిన మహముదా ఏకీగ్రవం ఎన్నికైనట్లు గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఏపి మహిళా సమాఖ్య జిల్లా ఆద్యక్షురాలు పార్వతి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైనా కార్యదర్శి మహముదా మాట్లాడుతూ మాపై నమ్మకంతో నియోజకవర్గం కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకుల కు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## నేడు ముక్కోటి ఏకాదశి వేడుకలు

### వైకుంఠ ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు పూర్తి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండలం లోని శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయంలో, బెలుగుప్పలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో, రామసాగరం సమీపమునపెన్నా నది ఒడ్డున బూదగుమ్మలో వెలసిన వెంకటరమణ స్వామి ఆలయాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలకు శుక్రవారం దేవాలయాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని అని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి స్వాములవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, స్వామివారిని పూలతో సుందరంగా అలంకరించి అనంతరము స్వామివారిని భక్తులకు ఉత్తర ద్వారంలో (వైకుంఠ ద్వార దర్శనం) దర్శించుకొనుటకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

## సీఐ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని శ్రీ వాణి స్కూల్ ఆఫ్ లర్నింగ్ కరస్పాండెంట్ శ్రీధర్ గురువారం సీఐ రాజని కలిసి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గతంలో 2016వ సంవత్సరంలో సీఐ రాజు చేతుల మీదుగా పాఠశాల ప్రారంభించినట్లు, కరస్పాండెంట్ శ్రీధర్ గుర్తు చేశారు. ఈరోజు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి సిఐని ఆహ్వానించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి నిర్లక్ష్యపు రోగం

### బ్రతికున్న వ్యక్తిని మృతి చెందినట్లు ఇంటిమేషన్ అందజేత

### ఎవరికి వారు తమ తప్పు కాదంటూ తప్పుకుంటున్నారు

### తమాషా చూస్తున్న ఉన్నతాధికారులు - పాలన మొత్తం అస్తవ్యస్తం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు మాయదారి రోగం పట్టుకుంది. బుధవారం నగర శివారులోని కృష్ణం రెడ్డి పల్లికి చెందిన ఓ వ్యక్తి సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతనిని వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దీంతో వైద్యులు అతనికి మెరుగైన వైద్య సేవల కోసం నగరంలోని అత్యవసర వైద్య విభాగంలో చేర్చారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందె వైద్య సేవలపై అతనికి నమ్మకం లేకపోవడంతో వారు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిపోయారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ ఇక్కడే అసలైన తిరకాసు మొదలైంది. ఏఎంసీ వార్డులో వైద్యం పై నమ్మకం లేకపోవడంతో అతను ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లినట్లు రికార్డులో నమోదు చేశారు. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అవుట్ పోస్ట్ కు మాత్రం అతను మృతిచెందినట్లు ఇంటిమేషన్ అందజేశారు. కేవలం ఇంటిమేషన్ అందజేస్తే బాగుండదు అనుకున్నారు. ఏకంగా మృతుడికి సంబంధించి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామని అందులో నమోదు చేశారు. దీనికి తోడు అతని పుట్టుమచ్చులతో సహా అందులో నమోదు చేసి, ఆధార్ కార్డు నెంబరును కూడా జత చేశారు. అంతటితో ఆగకుండా ఇంటిమేషన్లో మృతి చెందినప్పుడు సూచకంగా వేసే సూచికను కూడా వేసి డ్యూటీలో ఉన్న నర్సులు చేతులు దులుపుకున్నారు. ఇదంతా బాగానే ఉన్నా అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహించే వారు సంబంధిత పోలీస్ స్టేషన్ కు దానికి సంబంధించిన వివరాలను అందజేశారు. వారు ఉదయం మార్చురీకి వచ్చి పరిశీలించగా కనీసం ఆ ఆనవాళ్లు కూడా దొరకలేదు. దీంతో వారు కంగు తిన్నారు. ఈ అంశానికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించారు. జిల్లా శివారు ప్రాంతానికి చెందిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అమడుగు చెందిన వ్యక్తి వైద్యం కోసం బుధవారం అర్ధరాత్రి వచ్చాడు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రిలోని ఎమ్మెస్ వార్డుకు తరలించారు. అయితే ఆ మడుగు చెందిన వ్యక్తి కాస్త ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి క్యాజువాలిటీ రికార్డుల్లో అతను ఆదర్శనగర్లో ఘర్ష నిమిత్తం చేరినట్లు రికార్డులు నమోదు చేశారు. ఇలాంటి నిర్లక్ష్యపు వ్యవహారాలు రోజు మితిమీరిగా వస్తున్నాయని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఉన్నతాధికారులు తెల్ల మొహం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యపు రోగానికి ప్రధాన కారకులైన ఉన్నతాధికారులు జరిగిన నిర్లక్ష్యపు ధోరణికి కారణం ఎవరిని ఆలోచించకుండా తెల్ల మొహం వేశారు. ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకోవడం తరచూ రివాజుగా మారింది. నిర్లక్ష్యపు నీడన విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ ఇష్టానుసారమైన వ్యవహారంతో రోగులను వారి బంధువులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారిని కట్టడి చేయాల్సిన అధికారులు వారి తప్పులను కప్పిపుచ్చుకుంటూ మొత్తం వ్యవహారాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి అత్యంత దౌర్భాగ్యంగా మారిందంటూ విమర్శిస్తున్నారు.

### తమాషా చూస్తున్న ఉన్నతాధికారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న అనేక నిర్లక్ష్యపు వ్యవహారాలకు అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి చర్యలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. కట్టడి చేయాల్సిన అధికారులు తమ విధి కాదన్నట్టు వ్యవహరిస్తుండడంతో ఈ వ్యవహారం రోజు రోజుకు పెరుగుతోంది. ఇలాంటి వాటిని కట్టడి చేయాల్సిన కనీస బాధ్యతను కూడా అధికార యంత్రాంగం చేపట్టడం లేదంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

### సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో

# పని చేయని కంప్యూటర్లు

### ఉన్నతాధికారుల నిర్లక్ష్యం రోగులకు శాపం

### తీవ్ర అవస్థలు పడిన రోగులు - కనీస అవగాహన లేకుండా వ్యవహారం

### అంటీ అంటనట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బుధవారం నుంచి గురువారం మధ్యాహ్నం వరకు కంప్యూటర్లు పనిచేయకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కనీస బాధ్యత కూడా లేకుండా అక్కడి ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు తావస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించల్సిన ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అక్కడి వ్యవహారం తీవ్ర దుమారం లేపుతోంది. అక్కడి వైద్యులు సమయపాలన పాటించడం లేదని అక్కడి సిబ్బంది ఇస్తాను సారంగా విధులు నిర్వహిస్తున్నారంటూ రోజువారిగా నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు ప్రచురించిన అక్కడి అధికారులకు మాత్రం చీమైనా కుట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చేవారు పేద రోగులు అవుతున్నాడంతో వారు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం నుంచి గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా కంప్యూటర్లు పూర్తిగా పనిచేయలేదు. దీంతో అక్కడి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసిన వారు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో అక్కడి రోగులు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. వైద్యం కోసం తెల్లవారుజామునే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వస్తున్న రోగుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. నిర్లక్ష్యం వీడకుండా ఇష్టానుసారగా ఉన్నతాధికారులు కూడా వ్యవహరిస్తుండడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ఒక విభాగంలో నెట్ కనెక్షన్ కు సంబంధించిన డివైస్ ను అక్కడ విధులు నిర్వహించే వైద్యాధికారి తారుమారు చేయడంతో పరిస్థితి అతలాకుతలంగా మారిందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు వారు తమ బాధ్యతలను పూర్తిగా మర్చిపోవడంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తరచూ ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అక్కడి సిబ్బంది తెలుపుతున్నారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం రోగులకు పాపంగా మారింది. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో ప్రముఖ ఆలయం షిరిడి సాయిబాబా ఆలయంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి గురువారం ప్రత్యేక పూజలను ఆలయంలో అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తుంది. ఇందులో భాగంగా ఆయన పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లను చేశామని ఆయన తెలిపారు. భక్తుల కోసం తాను ఎంతటి స్థాయికైనా వెళ్తానని తెలిపారు.
మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక చొరవతో కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు.







# భక్తుల మరణం చాలా బాధాకరం

## మాజీ మంత్రి రఘువీరా..



రొళ్ల మేజర్ న్యూస్: తిరుపతి వైకుంఠ ఏకాదశి టికెట్ల జారీలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మరణించిన భక్తుల మరణవార్త చాలా బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ.. తొక్కిసలాటలో గాయపడిన భక్తులకు తక్షణమే అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరుకుంటున్నానని ఆయన తెలియజేశారు.

# శుభకార్యానికి హాజరైన వైయస్సార్సీపి రాష్ట్ర మైనార్టీ నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా

తాడిపత్రి మేజర్ న్యూస్:పట్టణంలోని పుట్లూరు రోడ్డు నందు ఉన్న ఎస్వీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎంగేజ్మెంట్ శుభకార్యానికి గురువారం వైయస్సార్సీపి రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష హాజరయ్యారు.



# నేడు గోకులం షెడ్ల ప్రారంభోత్సవాలు - ఎంపీడీవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అనంతపురము రూరల్ మండలంలో వివిధ గ్రామ పంచాయితీల్లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న గోకులం షెడ్లును నేడు మండల, గ్రామ పంచాయితీ ప్రజాప్రతినిధులతో కలసి ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఎంపీడీవో దివాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురము రూరల్ మండలంలో పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం కోసం గోకులం షెడ్లు పంచాయతీల వారిగా పదిమంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆకుతోటపల్లి గ్రామంలో నాగరాజు, బీరక పెద్దయ్య, సాకే కుళ్లాయప్పలకు,కందుకూరు గ్రామంలో వై.కామేశ్వరి, ఎ.రామప్ప, మాసినేని దివాకర్, పూలకుంట గ్రామంలో మన్నల లక్ష్మిదేవి, ఎస్. అజయ్‌కుమర్‌రెడ్డి, మన్నిల గ్రామంలో బుర్ర సుదర్శన్ అనే రైతులకు గోకులం షెడ్లను ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించడం జరిగిందని తెలిపారు. గోకులం షెడ్ల ప్రారంభోత్సవాల్లో మండల,గ్రామ పంచాయితీ ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాలను విజయవంతం ఎంపీడీవో తెలిపారు.

# శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



తనకల్లు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో శ్రీ సరస్వతీ విద్యా మంది రంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు యాజ మాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, భోగి మంటలు, పలు సాంస్కృతిక కార్యక్రమంలో చైర్మన్ సనత్ కుమార్, కరస్పాండెంట్ నరేష్ పాల్గొని పండగ యొక్క విశిష్టతను పల్లెలలో నిర్వహించు మూడు రోజుల పండగ గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు భోగి పళ్ళు తో విద్యా ర్థులకు ఆశీర్వాదం గావించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాల్మీకి, బోయలను ఎస్టి జాబితాలో పునరుద్దరణ చేయాలి

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలం కేంద్రంలోని స్థానిక తహాసిల్దార్ కార్యాలయం నందు గురువారం రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి పిలుపు మేరకు మండల తహాశీల్దార్ కి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరు ద్ధరణ చేయాలని, వాల్మీకి బోయల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తహాశీల్దార్ కి ఆర్‌విఎస్‌ఎస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దొనికొండ, ఆనంద్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు వాల్మీకి మేకల శివ ప్రసాద్ రాష్ట్ర అధికార ప్రతి నిధి మాట్లాడుతూ ప్రాంతీయ వ్యత్యా %ఖ%సాలు తొలగించి ఎస్టీ జాబితాలో పునరుద్ధ రణ చేయాలని గత 70 సంవత్సరాలుగా వాల్మీకులు పోరాటం చేస్తున్నారని, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్ర లలో వాల్మీకి బోయలు ఎస్టీలుగా, ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం, తూర్పు గోదావరి, విశాఖ పట్నం వంటి కొన్ని జిల్లాలలో ఎస్టీలు గాను, రాయలసీమ కోస్తా కొంత ప్రాంతంలో మాత్రమే బీసీ జాబితాలో ఉండడం దురదృష్టకరమని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు కృషి చేయాలని కోరుతున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఆంజనే యులు,శివ, మండల నాయకులు ప్రహ్లాద, ఆంజనేయులు,అంజి, ఆనంద్ , వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి భక్తుడికి లక్ష్మినరసింహ స్వామి వారి దర్శనం

### - భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు - అధికారులకు ఎమ్మెల్యే కందికుంట సూచన



**కదిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నేడు (శుక్రవారం) వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ అధికారులు, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ తిరుపతిలో బుధవారం జరిగిన తొక్కిసలాట ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమైన సంఘటన అని తెలిపారు. ఇలాంటి సంఘటన జరగడం మన అందరిపై బాధ్యత పెరిగిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కదిరి పరిసరాలతో పాటు కర్ణాటక భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడికి దర్శనం భాగ్యం కల్పించి, తిరిగి వారి స్వగ్రామాలకు చేరుకొనేలా చూడాలని తెలిపారు. అందుకోసం ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కూడా అధికారులకు సహకరించాలని సూచిం చారు. ఎక్కువ మంది భక్తులు ఇలాంటి ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారని, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూడడంతో పాటు అధికారులు ఓపిక ప్రదర్శించాలని సూచించారు. అందరి సహకారంతో నేడు జరిగే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. కదిరి ఆర్డీఓ ఎస్ఎస్‌వీ శర్మ మాట్లాడుతూ స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఇప్పటికే తగు చర్యలు చేపట్టామన్నారు. డీఎస్పీ శివనారాయణస్వామి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్ష్మినరసింహ స్వామి దర్శనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆలయ పరిసరాలు పరిశుభ్రతతో పాటు చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రతంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేంలో ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి.నరసింహాచార్యులు, ఎ.వి. పార్థసారథి ఆచార్యులు, ఆలయ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగులకు అండగా ఉంటా

### - ఎంఈఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో మడకశిర ఎమ్మెల్యే,టిటిడి బోర్డు సభ్యులు ఎంఎస్ రాజు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాదిగ ఉద్యోగులకు అండగా ఉంటానని మడకశిర ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక ఆర్అం డ్‌బి బంగ్లాలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) అనం తపురము జిల్లా క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎంఎస్ రాజు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మాదిగ ఉద్యోగుల ఇబ్బందులను ప్రభుత్వం తరపున అధిగమిం చడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాదిగ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, జిల్లా ఉన్నతా ధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బం డారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్నాథ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, ఉలవల నాగరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిశంకర్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్, అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెపి నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు జిల్లా కోశాధికారి దేవరపల్లి అన్న జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణం, ఉరవకొండ అధ్యక్షులు దుర్గాప్రసాద్, సాకే భాస్కర్, మీనుగ భాస్కర్,మడకశిర అధ్యక్షులు రంగనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు భైరవకుమార్, ఆర్.శ్రీనివాసులు, ఏ.కిష్టప్ప, కొడవండ్ల నారాయణస్వామి, వీర ఓబులు, ఎస్బిఐ నాగరాజు, మీసాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో అత్యద్భుత ఫలితాలు సాధించాలి..

### - మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులు ఇస్తాం..- విద్యార్థులను ప్రోత్సహించిన డి ఈ ఓ ప్రసాద్ బాబు..

### - వందరోజుల ప్రణాళికలో భాగంగా చియ్యేడు పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం చియ్యేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పదవ తరగతి వంద రోజుల ప్రణాళిక లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికా రి ప్రసాద్ బాబు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధిం చిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని విద్యార్థులను ప్రోత్సహించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో సొంత ఖర్చులతో వినాయకుడి ఆలయం నిర్మించిన ఆంగ్ల ఉపాధ్యాయులు కె. భాస్కర్ రెడ్డి ని అభినందించారు. గతంలో పాఠశాల విద్యార్థులను విమాన ప్రయాణం చేపించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి. నాగేంద్ర కి అభినందనలు తెలిపారు. ఈ విద్య సంవత్సరం 2024-25 లో అనంతపురం ఉమ్మడి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను లంకల గన్నవరం లోని డొక్కా సీతమ్మ అన్నదాన గృహాన్ని సందర్శింపజేసే అవకాశం కల్పిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి. నాగేంద్ర కి అభినందనలు తెలిపారు. డొక్కా సీతమ్మ గృహ సందర్శనకి తాను కూడా వస్తానని తెలిపారు. విద్యార్థులకు ఐరన్ మాత్రలను మిగింపచేసే కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. విజయ్ కుమార్ ఉపాధ్యాయులు నాగేంద్ర, ప్రసాద్ నాయుడు, ఉమా మహేశ్వర్, భాస్కర్ రెడ్డి, పుల్లయ్య, నివేదిత రాణి, నాగమణి,విజయ భారతి, నళినాక్షి, మంజునాథ, క్లర్క్ సూర్య నారాయణ, పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన






**-యువత లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలి**
**-1668 మందికి నియామక పత్రాలు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ధర్మవరంలోని సిఎన్బికళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 99 కంపెనీల ప్రతినిధులు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ యువకులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు రాలేకపోయినందుకు బాధపడుతున్నానన్నారు. నియోజకవ్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మేళాలు నిర్వహించడం జరుగుతోందన్నారు యువత ఒక లక్ష్యసాధన దిశగా కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టమైనపనికూడా విజయవంతమావుతుందని ఈ దిశగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు.యువతీ యువకులు మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించుకోవడం ఆనందకరమైన విషయం అన్నారు.

అనంతరం మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు మాట్లాడుతూ. వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో ఆయన కుమార్తె సంస్కృతి పేరు మీద ఉన్న సాంస్కృతి స్వచ్ఛంద సేవ సంస్థ ట్రస్ట్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ 99 కంపెనీల ప్రతినిధులుతో ఉపాధి కల్పించేటువంటి ఈ జాబ్ మేళాకు నియోజకవర్గ వ్యాప్తంగా 5121 మంది నిరుద్యోగులు యువతి యువకులు ఇంటర్వ్యూ లో పాల్గొనడం జరిగిందన్నారు. అందులో 1668 ఉద్యోగాలు పొందారని అని మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు.తదనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజులలో మరిన్ని జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే జిల్లాల్లో జరుగుతున్నటువంటి స్కిల్ హబ్ లలో ప్రస్తుత టెక్నాలజీతో శిక్షణలు అందజేసి ఉపాధి కల్పిస్తామని తెలియజేశారు.

## కిశోరి వికాస్ ద్వారా
# బాలికలకు భవిష్యత్తుకు భద్రత కల్పిద్దాం




**ధర్మవరం మేజర్ న్యూస్:** కిశోరి వికాస్ పథకం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించి బాలికల భవిష్యత్తుకు భద్రత కల్పిద్దామ నిమున్సిపల్ కమిషనర్ ప్రమోద కుమాఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమంముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మీ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుమంజన సేవ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమంజన సేవ కార్యక్రమాన్ని అర్చకులు రాజేశ్ నిర్వహించారు. గురువారం ఉదయం స్వామివారికి స్వపన తిరుమంజన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సహస్ర నామకుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు.

## దివ్యాంగురాలైన విద్యార్థికి వీల్‌చైర్ వితరణ




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోరంట్ల మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు డా లేట్ బైసాని రవిశంకర్ జ్ఞాపకార్థం దివ్యంగురాలైన విద్యార్థికి ఐఇఆర్‌టి కార్యాలయంలో వీల్ చైర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక లైన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేష్, ట్రెజరర్ దస్తగిరి, నాగరాజు మరియు సభ్యులు గిరిధర్ గౌడ్, డీకే శ్రీనివాసులు, మిడతల శ్రీనివాసులు, జయలక్ష్మి, మెడికల్ స్టోర్ శివ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర, చాంద్ భాష, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. అదే విధంగా లైన్స్ క్లబ్ తరఫున వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

## గర్భిణీలకు పౌష్టికాహారదానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం కోసం విచ్చేసిన గర్భిణీ స్త్రీలకు గత 6సంవత్సరాలుగా పౌష్టికాహారము అన్నదాన కార్యక్రమం చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అని మండల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు గర్భిణీలకు భోజనం వడ్డించారు. భోజనం చేసిన ప్రతి ఒక్కరు సౌధం అక్క బాగుండాలని ఉన్నత బాధ్యతలు ఇంకా స్వీకరించాలని ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు సమకూర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డె సూరి, మాగె చెరువు సర్పంచ్ నరసింహులు, చల్లపల్లి రామకృష్ణ, అమరప్పయాదవ్, నాగరాజ్ యాదవ్, శివ శంకర్ యాదవ్, సూర్యనారాయణ, మద్దిలేటి, మాజీ ఎంపీటీసీ కృష్ణ, డాక్టర్ ఓంకార, బాబు సిబ్బంది ఉన్నారు.

## హరికృష్ణను పరామర్శించిన టిడిపి నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నల్లగొండ్రాయనపల్లి టీడీపీ సీనియర్ నాయకుడు హరికృష్ణ ఆరోగ్య సమస్యతో అనంతపురంలోని యమర్తి హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటుండగా టిడిపి నాయకులు పందిపర్తి శ్రీనివాసులు, మండల కావేటి నాగేపల్లి బోర్వెల్ అనిల్ కుమార్ యాదవ్, రామిరెడ్డి, పత్రిక విలేకర్ మహేష్‌లు కలిసి ఆరోగ్య సమస్య చికిత్స గురించి తెలుసుకొని పరామర్శించడం జరిగినది. త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి రావాలని ఆకాంక్షించారు.

## కిశోరి వికాసంపై శిక్షణ
**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, సిడిపిఓ లక్ష్మి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సి.డి.పి.ఓ లక్ష్మీ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం పై మండల స్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో భేటీ బచావో- బేటి పడావో అన్న అంశంపై పలు వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాల నేరస్తులు నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కిషోర్ వికాసం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కిషోర్ బాల బాలికల సర్వతో ముఖాభివృద్ధి కొరకు మండల స్థాయిలో కమిటీలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో బాలబాలికల వ్యక్తిగత ఆరోగ్యము, సంరక్షణ, లైంగిక వేధింపులు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు,చదువు యొక్క ప్రయోజనాలు చర్చించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కొనసాగుతూ ఉండడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, లత, మహిళా పోలీసులు, ఏఎన్‌ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది, ఐ సి పి ఎస్ సిబ్బంది మురళి తదితరులు పాల్గొన్నారు.

## కెహెచ్ ప్రభుత్వ
# డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెహెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీలలో నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం పర్యటించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డా జె సదాశివ భట్ "న్యాక్ ఛైర్ పర్సన్" డా అనిల్ ఓజా, "కో-ఆర్డినేటర్" డా బాబన్ తైవాడే, మెంబరుగా న్యాక్ బృంద సభ్యులుగా విచ్చేయడం జరిగిందన్నారు. ఎన్.సి.సి కేడేట్ల ఘన స్వాగతంతో కార్యక్రమం మొదలు కాగా, గత ఐదేళ్ళలోని కళాశాల అభివృద్ధిని, విద్యా కార్యకలాపాలను న్యాక్ సభ్యులకు తెలియజేశారు. న్యాక్ ప్రమాణాలతో కళాశాలలో వున్న మౌలిక వసతులు, బోధన, పరిశోధన వంటి అంశాలతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి వివరా లు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుయేసి కో-ఆర్డినేటర్ ఏ.కిరణ్ కుమార్, న్యాక్ కో-ఆర్డినేటర్ ఎస్.పావని, ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ రన్నర్‌గా ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో రన్నర్ గా ఉమ్మడి అనంత జట్టు నిలిచినట్లు ప్రభుత్వ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరులో ఈ నెల ఆరవ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఉమ్మడి అనంత జిల్లా జట్టు రన్నర్ గా నిలిచినట్లు వారు తెలిపారు. గుంటూరులో జరిగిన ఫైనల్ టోర్నీలో కర్నూల్ ఉమ్మడి అనంత జిల్లా జట్టు తలపడగా కర్నూలు జట్టు రన్నర్ గా ఉమ్మడి అనంత జిల్లా జట్టు రన్నర్ గా నిలవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి అనంత జిల్లా జట్టు తరఫున తమ పాఠశాల విద్యార్థి బృందమును మెడల్ కూడా సాధించడం జరిగిందని తెలిపారు. దీంతో బృందా అనే విద్యార్థిని పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారితో పాటు పిఈటి అశ్విని, ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హరీష్ పాఠశాలలో అంబరాన్నంటిన 'సంక్రాంతి' సంబరాలు

**– రంగవల్లులతో కలకళ్లాడిన ప్రాంగణం**

**– ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాం డ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురు వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రాంగణం లో నిర్వహిం చిన ముగ్గుల పోటీల్లో విద్యా ర్థులు, తల్లిదండ్రులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. దీంతో పాఠశాల ప్రాంగణంలో ముందుగానే సంక్రాంతి పండుగ శోభ నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యం. యస్. కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియపర్చేందుకే ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభకన బరిచిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో పొంగల్ చేసి పంచిపెట్టారు. కాగా విద్యార్థులు వేసిన హరిదాస్ వేషధా రణ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అయితే ప్రిన్సిపాల్ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోకులం ప్రారంభోత్సవ ఉత్సవాలు

అగళి మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంక్రాంతి పండుగలో భాగంగా మండలంలో గోకులం ప్రారంభోత్సవ ఉత్సవాలను శు క్రవారం, శనివారం, ఆదివారము 3 రోజులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. ఇందులో భాగంగా నేడు శుక్రవారం ఇనగలూరు, హల్లికెర, మధుడి,రావుడి, పి. బ్యాడిగెర గ్రామాలలోనూ, శనివారం నరసాంభూది కోడిపల్లి, గ్రామాలలోనూ, ఆదివారం అగళి గ్రామంలో గోకులం ప్రారంభోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కావున మండల అధ్యక్షులు,జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల ఉపాధ్యక్షులు, గ్రామపంచాయతీ సర్పంచులు అందరూ, మండలంలోని ప్రజాప్రతినిధులందరూ, వివో సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది అందరూ హాజరై గోకులం ప్రారంభోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా ఎంపీడీవో యాదవేంద్ర కోరారు.

## గుంతలో పడ్డ బైకులు : ఒకరి మృతి



అమరాపురం మేజర్ న్యూస్:అమరాపురం మండలం కర్ణాటక సరిహద్దులో గల ముద్దేహళ్లి గేటువద్ద రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు గుంతలో పడ్డాయి ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు ఈ ప్రమాద ఘటనకు సం బంధించి అక్కడి స్థానికులు అందించిన వివరాల మేరకు కుందుర్పి మండలానికి చెందిన దాసరిమూర్తి, మంజు,ఓబులప్ప,రాజు,అనబడే నలుగురు వ్యక్తు లు రెండు ద్విచక్ర వాహనాలలో కర్ణాటక ప్రాంతంలో జరిగిన జాతర ఉత్సవాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రక్కన గల గుంతలో పడ్డారు ఈ ప్రమాదంలో దాసరిమూర్తి అనే వ్యక్తి మృతి చెందాడు మిగిలిన ముగ్గురు తీవ్రంగా గాయ పడటంతో అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారని తెలియజేశారు .

## రెయిన్‌బో పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలం కేంద్రంలోని రెయిన్బో పాఠశాలలో గురువారం తెలుగు దనం ఉట్టిపడే విధంగా సంక్రాంతి సంబరాల ను నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నిర్వహించిన విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల స్కిట్స్ తో విద్యా ర్థులు సాంప్రదాయ వస్త్రాధారణలో చూప రులను అద్భుతంగా కనువిందు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో రంగ వల్లికల పోటీలను ఘనంగా నిర్వహిం చారు. ఈ రంగవల్లికల పోటీలలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొని ఉత్సా హంగా రకరకాల రంగులతో రంగవ ల్లికలను అందంగా ముస్తాబు చేయడం జరిగింది. ఈ పోటీల లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అయిన యం. జయసింహ రెడ్డి ప్రథమ బహుమతి మాధవి, ద్వితీయ బహుమతి లక్ష్మీదేవి, శ్రీదేవి తృతీయ బహుమతి, రెడ్డమ్మ ప్రదానం చేయడం జరిగింది.

## వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, జీవిమాను కూడలి, మోర్ సూపర్ మార్కెట్ తదితర ప్రాంతాలలో ఉన్న వృద్ధులకు గురువారం లిగ్నం ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు ధర్మవరం అల్తాఫ్ భాష , మోహన్ బాబు,శంకర్, షాకత్ ఖాన్, విజయ్ కుమార్, షిఫా మొహక్ తదితరులు పంపిణీ చేశారు.

# పోరాటాలతోనే ఇళ్ల స్థలాలు సాధించుకోవాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** నేటి ప్రభుత్వాలు పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలను ఇచ్చే పరిస్థితి లేదని వాటిని మనము పోరాటాలతోనే సాధించుకోవాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పుట్టపర్తి నగర పంచాయతీలోని వివిధ కాలనీల వారితో కార్మిక కర్షక భవనం నందు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప , పేదలకు సొంత ఇళ్ళు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లో ఇచ్చిన జగనన్న కాలనీలు పేదల పేరుతో అవినీతి మయం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల స్థలాల గురించి ఊసేత్తడం లేదనీ పేదల అర్జీలు బుట్ట దాఖలు తప్ప పరిష్కారం కాలేదనీ. పుట్టపర్తి వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయనీ. ఇళ్ల స్థలాల కోసం సంఘటితంగా పోరాటాలు చేయాలనీ ఈ పోరాటాలలో రెవిన్యూ అధికారులు , పోలీస్ నిర్భంధాలను ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ కోసం ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కన్వీనర్ గా ప్రమీల , కో కన్వీనర్ లు గా సరస్వతి , మీనాక్షి , సభ్యులుగా నూర్జహాన్ , లీలాభా యి , లీలావతి , రాము , రామచంద్ర , శిరీష , రామలక్ష్మమ్మ , మం జుల , చిన్నమ్మ లతో పాటు 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక మహిళా సంఘం జిల్లా నాయ కులు రమాదేవి , కమిటీ నాయకులు వెంకటేష్లు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేపై గ్రామసభ, ర్యాలీ



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఏకేడి హళ్లి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూములపై రీ సర్వే కార్యక్రమాన్ని నేడు శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. ఈ సం దర్భంగా రెవిన్యూ అధికారులు గురువారం ఏ కేడీ హళ్లి గ్రామ ప్రజలతో భూముల రీసర్వే అమలుపై గ్రామసభ , గ్రామ ప్రజలతో కలిసి రెవిన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాలలో రైతుల భూములకు సరిహద్దులను చూపించి సర్వేరాళ్లను పాతించడం జరుగుతుందన్నారు. తహసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ రికార్డులను తీసుకెళ్లి ప్రతి ఒక్క సర్వే నంబర్ పై భూములను రి సర్వే చేసి కొత్త రెవిన్యూ రికార్డులను తయారుచేసి ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్ ద్వారా శాశ్వత భూహక్కు కల్పించడం జరుగుతుందన్నారు. కావున తమ గ్రామాల్లో రిసర్వే కు వచ్చిన సర్వేయర్లకు ముందుగానే రైతులు తమ వద్ద ఉన్న భూములకు సంబంధించిన పట్టాదారు పాసు బుక్కు, వన్ బి, అడంగల్, స్కెచ్,ఆధార్ కార్డు జిరాక్స్,ఫోన్ నెంబర్లు ఇచ్చి రైతులందరూ సర్వేయ ర్లకు సహకరించవలసిందిగా తహసిల్దార్ తెలిపారు.

## రోగులకు పండ్లు బ్రెడ్డు పాలు పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక 30 పడకల ఆసుపత్రిలో గురువారం రోగులకు పండ్లు బ్రెడ్లు పాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజిక సాధికారత కమిటీ అధ్యక్షులు మీరాశి వేమనారాయణ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతితోపాటు మండలంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూ షణం జన్మదిన సందర్భంగ కేక్ కట్ చేసి పండ్లు బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, వెంకటరమణ, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఓబులేసు, కదిరప్ప, రంగప్ప, మునిస్వామి, రమేష్, హరి, షహీర్ భాషా, రైతు సంఘం నాయకులు రమణ, బిజెపి నాయకులు సురేష్, నరేష్, నరసిం హులు, గోవర్ధన్, అశోక్, వెంకటేష్, శ్రీనివాసులు, గంగులమ్మ, రమణమ్మ, ఈశ్వరమ్మ, రమాదేవి, గంగన్న, రమణ, తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నల్లమాడ,మేజర్ న్యూస్: నల్లమాడ మండలం ఎద్దులవాండ్లపల్లి తండా కి చెందిన టిడిపి కార్యకర్త ఇటీ వల జయ రాం నాయక్ (47 ) సంవ త్సరాలు ముదిగు బ్బ మండలంగుడ్డంపల్లి తండా కు వెళ్లి తిరుగు ప్రయాణంలో దగ్గర ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి ఆసుపత్రులు చికిత్స పొందుతూ గురు వారం మృతి చెంది నట్లు బంధువులు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసు కున్న కుటాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాంప్లనాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు బుట్టి నాగభూషణం నాయుడు, తది తరులు ఎద్దుల వారి పల్లి తాండకు వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందిం చారు. మృతునికి భార్య లక్ష్మీబాయి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ ఎం నరసింహులు, కొండ్రెడ్డి బయారెడ్డి, అక్కులప్ప నాయక్ , చంద్ర నాయక్, ఎం నరసింహులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం ధనాపురం గ్రామంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మాలధారులు బంధువులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 41 రోజులపాటు దీక్ష చేసి గురుస్వాముల నరసింహ సోము ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై జ్యోతి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తిప్పన్న భాను చంద్ర రాము రామాంజి అమర్ మహేష్ సతీష్ శంకరప్ప నరసింహమూర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటన బాధాకరం..

**– ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



రొళ్ల మేజర్ న్యూస్: తిరుపతి తొక్కిసలాటలో నలుగురు భక్తులు మృతి చెందడం చాలా భాధాకరమని టీటీడీ సభ్యుడు మరియు మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టికెట్ల జారీలో ఎక్కడో పొరపాటున ప్రమాదం జరిగిందని అంచనా వేస్తునాము అని తెలియజేశారు ఈ తొక్కిసలాట ఘటనలో అస్వస్థతకు గురైన 25 మందికి మెరుగైన చికిత్స అందించాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశించామని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందుతూ ఉందని భక్తులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలియజేశారు.

# నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు..

## – ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనమివ్వనున్న స్వామి వారు

## – ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు – ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.రత్న

**కదిరి, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినం సందర్భంగా నేడు (శుక్రవారం) పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయ ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనమివ్వనున్నారు. శుక్రవాం తెల్లవారుజామున 3.30 గంటల నుండి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ఇప్పటికే ఆలయ పరిసరాలను పరిశీలించి, వేలాది తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారు లకు ఆదేశించారు. ఆలయంలో ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లను గావించారు. స్వామి వారి గర్భగుడిలో వివిధ రకాల పుష్పాలతో అలంకరణ గావించారు. ఆలయం తూర్పు రాజగోపురం వద్ద భక్తుల రాక, రద్దీని అంచనా వేసి భారీకెడ్లతో పాటు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఉత్తర రాజగోపురం కింద కొలువైన ఉన్న శ్రీవారిని దర్శించుకొంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండకుండా చూసేలా అన్ని శాఖల అధికారులు సైతం చర్యలు చేపట్టారు. అంతే కాకుండా శుక్రవారం అర్ధరాత్రి నుండి సాయంత్రం





వరకు పట్టణంలోని హిందూపురం రోడ్డు వైపు నుండి వచ్చే వాహన రాకపోకలు బైపాస్ రోడ్డు గుండా వేళ్లేలా చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు.

### పూర్తి బందోబస్తు: ఎస్పీ

పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు జరగనుండా, స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ ఏర్పాట్లను గురువారం రాత్రి జిల్లా ఎస్పీ వి.రత్న పరిశీలించారు. ఆలయంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించి, పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. కదిరి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసులు నేడు బందోబస్తు చర్యలలో పాల్గొనేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

జిల్లా ఎస్పీ గురువారం రాత్రి కదిరిలోనే బస చేసి, వేకువ జామున స్వామి వారిని దర్శించుకోనున్నట్లు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ శివనారాయణస్వామి,పుట్టపర్తి విజయ్‌కుమార్, సీఐ నారాయణరెడ్డి, ఎస్ఐలు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహించండి – ఎమ్మెల్యే కందికుంట

### – ఎంవీఐ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

కదిరి, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణకై కదిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి ఎంవీఐ వరప్రసాద్‌కు సూచించారు. గురువారం కుటాగుళ్ల సమీపాన ఉన్న ఎంవీఐ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాలు నివారణతో పాటు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతను పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలు మైనర్లు నడుపుతున్నారని, మైనర్లు వాహనం నడుపుతుంటే వాహనం సీజ్ చేయడంతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్,



డ్రైవింగ్ లైసెన్స్, వాహనరికార్డులు కలిగివుండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుల్లెట్‌ను నడపడం జరిగింది. ఆపై ఎంవీఐ కార్యాలయంలో ఎమ్మెల్యే మొక్కలు నాటి, నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ అధికారులతో పాటు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లాలోని అన్ని దేవాలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి రోజున జిల్లాలోని అన్ని దేవాలయాల వద్ద పటిష్ట మైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ తెలిపారు. దేవాలయాలు, పరిసరాలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఆయా పోలీసులు చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసుకునే విధంగా దేవాలయ కమిటీలకు సూచనలు చేశామన్నారు. కదిరి, మడకశిర, ధర్మవరం, హిందూపురం, కొత్తచెరువు తదితర ప్రాంతాలలో ఉన్న ప్రధాన దేవాలయాల వద్ద భక్తులు తాకిడి దృష్టిలో ఉంచుకొని దేవాలయాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఇప్పటికే తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. అన్ని దేవాలయాల వద్ద మహిళా పోలీసులను కూడా ఏర్పాటు జరుగుతుం దన్నారు. బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. అన్ని దేవాలయాలలో వైకుంఠ ముఖద్వారం ద్వారా దర్శించుకునే భక్తులు ప్రశాంతంగా దర్శించుకోవాలని ఎస్పీ సూచించారు.





## వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని ఆలయ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం కళాన్యానము, పంచామృతాభిషేకం ప్రాణప్రతిష్ట, బలి, జ్వాల కుష్మండ చేధన, కలిశ ఉద్వాసన, మర్జన,మహామంగళహారతి పూజా కార్యక్రమాలతో పాటు హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిదులు చెన్నంశెట్టి జగదీశ్ ప్రసాద్, జింకారాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చండం నా పూర్వజన్మ పుణ్యం

### – లేపాక్షి ఆలయ చైర్మన్



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజు పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ స్వామి గురువారం రోజు దాదాపు 83 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం శ్రీ రమానందన్ స్వామి తల్లి పేరు మీద మాతృమూర్థులకు గర్భిణి లకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ స్వామి మిత్రమండలి పాల్గొన్నారు.

## కాణిపాకం వినాయకుని దర్శించుకున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామినీ వారిని హిందూపురం పార్లమెంటు సభ్యుడు పార్థసారథి , శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డిలు గురువారం తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## వైయస్ జగన్‌ను కలిసిన యువ నాయకుడు హనుమంత్ రెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ :వైయస్సార్ సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అనంతపురం జిల్లా వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు హనుమంత్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితకాలంలో వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి సెల్ఫీ ఫోటో దిగాలనే కోరిక వుండేదని అది ఈరోజు తీరిందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. శింగనమల నియోజకవర్గంలో వైయస్సార్ సిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వైయస్ జగన్ ఆదేశించారని తెలియజేశారు. వైసిపి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి, మంత్రి సవితమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు అధికారికంగా నిర్వహించాలని జిఓ ఇవ్వడం పట్ల వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చిత్రపటాలకు వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు కడప రామంజి అధ్యక్షత గురువారం నాడు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11న అధికారికంగా నిర్వహించాలని జిఓ ఎంఎస్ నెం5ను జరిచేయడం పట్ల వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గోరంట్ల బస్టాండ్‌లో వడ్డే ఓబన్న విగ్రహం వద్ద వడ్డెర సంఘం నాయకులు ఆధ్వర్యంలో సియం చంద్రబాబు నాయుడుకు, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ లకు వడ్డెర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డే ఓబన్న అమరహే వడ్డేర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం వడ్డెర కులస్తులను గుర్తించడం లేదని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి సవితమ్మ కృషితోనే రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ఓ గుర్తింపు వచ్చిందని మంత్రి



చొరవతోనే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిఓ జరిచేయడంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కృషి ఎంతో ఉందని ఈ సందర్భంగా మంత్రి సవితమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడప రామంజి, కుంచపు అమర్ నాథ్, రవి మోహన్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ, రాంగయ్య, శిరగవాండ్లపల్లి, పల్లపు మహేష్, రామాంజనేయులు, హనుమన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

-భారీగాపాల్గొన్న విద్యార్థినిలు
-సాంప్రదాయాలు ఉట్టి పడేలా ముగ్గులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** స్థానిక ఎల్ పి సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు రంగుల హరివిల్లుల తో మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ముగ్గులను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి మల్లికార్జున మాట్లాడుతూ ముగ్గులనేవి మన భారతీయ సనాతన ధర్మంలో సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేవని చెప్తూ ఇంటిముందు కల్లాపి చల్లి ముగ్గులను రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్ది పండుగలను జరుపుకోవడం మన ఆనవాయితీ అన్నారు. ప్రస్తుతం మరుగున పడుతున్న ప్రాచీన కలలను ఈ ముగ్గుల ద్వారా నెమరు వేసుకోవడం అదో తీపి గుర్తుగా భావించాలన్నారు. ముగ్గులు రంగుల హరివిల్లులతో సర్వాంగ సుందరంగా నిర్మించుకోవాలంటే మీ వ్యక్తిత్వం నడవడిక నిజాయితీగా, ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండేటట్లు చూసుకుంటే తద్వారా మీకు మీ



తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు మరియు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థినిలకు ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు .ఇందులో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని నిరుత్సాహ పడకూడదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పా ండెంట్ సాయి, డైరెక్టర్ జగదీష్ మరియు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగిపై వ్యవసాయ శాఖ ఏవో వేధింపులు

**వ్యవసాయ శాఖ ఏవో మునికృష్ణ పై మరోసారి విచారణ చేసి జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం**
**పెనుకొండ ఏడిఏ స్వయంప్రభ, హిందూపురం ఏడి సురేష్ బాబు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల వ్యవసాయ అధికారి తనను గత ఆరు నెలలుగా వేధిస్తున్నాడని
వడిగేపల్లి సచివాలయంలో సిరికల్చర్ అసిస్టెంట్ (వి ఎస్ ఏ) గా విధులు నిర్వహిస్తున్న అంబే అను మహిళా ఉద్యోగి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ విషయంపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పెనుకొండ ఏడి స్వయంప్రభ మరియు హిందూపురం సిరికల్చర్ ఎడిఏ సురేష్ బాబు లు గురువారం సిరికల్చర్ కార్యాలయం చేరుకొని బాధిత మహిళ ఉద్యోగితో పాటు వారి తల్లిదండ్రులు మరియు వ్యవసాయ శాఖ ఏవో మునికృష్ణతో వేరువేరుగా విచారణ నిర్వహించి రాతపూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు వారి తో రాతపూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నామని ఉన్నతాధికారులకు నివేదిక అందజేయడంజరుగుతుందన్నారు, అయితే ఈ విషయంపై బాధితురాలు అంబే దీపా మాట్లాడుతూ వడిగేపల్లి సచివాలయంలో వివిఎస్ఏ గా అక్టోబర్ 7 2019 న ఉద్యోగంలో చేరినప్పటి నుండి విధులకు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని అయితే గత ఆరు నెలలుగా గోరంట్ల మండల వ్యవసాయ అధికారి తనను వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేసింది రైతు సేవ కేంద్రం ఆర్ఎస్‌కె గా ఒంటరిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏవో తనిఖీకి వచ్చి ఏక వచనంతో వక్రీకరించి అసభ్యంగా మాట్లాడుతున్నాడని గంటల తరబడి ఉండి నన్ను వేధింపులకు గురి చేస్తున్నాడని మానసికంగా తాను ఇబ్బంది పడుతున్నానన్నారు. ఏవో వేధింపుల కారణంగా నాకు ఉద్యోగం వదులుకోవడం ఇష్టం లేకపోయినా ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చిందని కానీ తర్వాత మా తల్లి మరియు తన తోటి సచివాలయ ఉద్యోగుల



అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తదితరుల సలహా మేరకు నా రాజీనామాలు ఉపసంహరించుకున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. తనను అనేక విధాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆమె రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది, ఈ విషయంపై గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్ రెడ్డి మరియు నాయకులు మధు, రెడ్డప్ప, రామాంజనేయులు తదితర మహిళా ఉద్యోగులు పాల్గొని మండల వ్యవసాయ శాఖ అధికారి పై పారదర్శకంగా విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని విచారణ అధికారులకు డిమాండ్ చేశారు. కనీసం మహిళా ఉద్యోగానికి కూడా చూడకుండా ఎప్పుడు పడితే అప్పుడు విజిట్ పేరుతో వేధిస్తున్నారని సాయంత్రం వేళల్లో విచారణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రి నారా లోకేష్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి తదితరులు దృష్టికి తీసుకెళ్లి తమ ఉద్యోగం ని కాపాడుకుంటామని మరో అధికారికి ఇలాంటి సమస్య రాకుండా అతనిపై చర్యలు తీసుకునేలాన్యాయపోరాటం చేస్తామన్నారు. అయితే ఇప్పటికే ఇద్దరు వ్యవసాయ శాఖ సచివాలయ ఉద్యోగులపై వ్యవసాయ అధికారి వేదించడంతో అతనిపై ఇప్పటికే విచారణ జరిపారు. అయితే మళ్లీ మహిళా ఉద్యోగి పై వేధిస్తున్నాడని మరోసారి విచారణ చేయడం విశేషం. మిగిలిన మహిళా ఉద్యోగులు కూడా విధుల పట్ల తమకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విచారణ అధికారులకురాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## సంక్రాంతి ముగ్గులపోటీల విజేతలకు బహుమతులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని సాయినగర్లోని షిర్డీసాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 20 మంది మహిళలు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన ప్రసన్నలక్ష్మికి మొదటి బహుమతి, రెండవ బహుమతి కింద పావని, మూడవ బహుమతి కింద కళావతిలకు ఆలయ కమిటి ప్రతినిదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు టీసీనారాయణరెడ్డి, కోశాదికారి జయసూర్యనారాయణ, డైరెక్టర్లు సూర్యప్రకాశ్, రాంప్రసాద్ పాల్గొన్నారు.



## శ్రీఉషోదయ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని కొత్తపేట శ్రీఉషోదయ ఇంగ్లీషు మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణమంతా గురువారం రంగురంగుల ముగ్గులతో, రకరకాల పూలతో, గొబ్బెమ్మలు, భోగిమంటలు, పాలపొంగులతో అందంగా అలంకరించారు. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తుల్లో అందంగా మెరిసిపోయారు. అనంతరం విద్యార్థినిలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలు హరిదాసు, నృత్యంతో అందరినీ ఆకర్షింపచేశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటిబహుమతి సీనియర్ విభాగంలో బార్గవి, సహస్ర.. జూనియర్ విభాగంలో చిత్ర, సంజన, ద్వితీయ బహుమతికింద సీనియర్ విభాగంలో ప్రతిభ, ముక్షా న జూనియర్ విభాగంలోమౌతిక, సాయి వైష్ణవి,, తృతీయ బహుమతి కింద సీనియర్ విభాగంలో లక్ష్మీ నందిని, జూనియర్ విభాగంలో సఫియా, కీర్తిలకు బిపాఠశాల కరస్పాంచాండ్ బాషా. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షంషాద్ బేగం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా శెట్టిపి జయచంద్రా రెడ్డి ఎంపిక పట్ల రామగిరి మండల శాఖ హర్షం

**రామగిరి మేజర్ న్యూస్** జనవరి 8వ తేదీ బుధవారం కాకినాడ నగరంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్రష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణోత్సవ మహాసభలలో ఎన్నికలలో రామగిరి మండలం గంతి మర్రి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రస్తుత శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్బంగా రామగిరి మండల గౌరవాధ్యక్షులు గోపాల్ రెడ్డి మండల అధ్యక్షులు బాలగొండ్ల శివయ్య.. ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్.. నాయకులు సకల చంద్రశేఖర్ సురేష్ , మల్లేశు, మల్లికార్జున, ఆది, ప్రసాదు తదితరులు మరియు మండల కమిటీ పత్రికా ముఖంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేసారు. సత్యసాయి జిల్లా నుంచి 50 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి రాష్ట్ర కార్యదర్శిగా జయచంద్రా రెడ్డి ఎంపీక కావడం అభినందనీయమని తెలిపింది

## ఘనంగా వైసీపీ నాయకుడు రామాంజనేయులు పుట్టినరోజు వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో స్థానిక వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో లేపాక్షి మండల వైసిపి నాయకులు రామాంజినేయులు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న హిందూపురం నియోజకవర్గంవైసిపి సమన్వయకర్త టిఎన్ దీపిక ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి రామాంజనేయులు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ నిస్సార్, పి చంద్రశేఖర్ రెడ్డి ,13వ వార్డు ఇంచార్జి శభరీష్ రెడ్డి, 16వ వార్డు ఇంచార్జి ఫరూక్, 7వ ఇంచార్జి అయూబ్ బేగ్, 12వ వార్డు ఇంచార్జి సహేరా బాను, లేపాక్షి మండల జెసిఎస్ కన్వీనర్ శ్యాంప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# జీ తెలుగు సంక్రాంతి జోష్

## – 11నుండి ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్‌గా కనువిందు ప్రసారాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : ఈ సంక్రాంతికి ప్రేక్షకులలో రెట్టింపు జోష్ నింపేందుకు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ గా కనువిందు ప్రసారాలను అందిస్తున్నట్లు జీ తెలుగు ప్రతినిధుల బృందం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 శనివారం సాయంత్రం 6 గంటలకు పాల్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా అందిస్తుందని, అలాగే 12న ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు సినీ ప్రముఖులు జీ తారల సందడితో సంక్రాంతి సంబరాలు, సంక్రాంతికి వస్తున్నాం సినిమా నుంచి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్ ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి సినీ నటుడు రాజేంద్రప్రసాద్, గౌతమి,శ్రీ లక్ష్మీ శివ పార్వతి,కమెడియన్ శ్రీనివాస్ రెడ్డిలు సంక్రాంతి సంబరాలు పాల్గొని జి అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతారని తెలియజేశారు. ప్రసారాల్లో భాగంగానే జీ తెలుగు ప్రేక్షకులకు టీవీ స్క్రీన్ పై వచ్చే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా డబ్ల్యూ డబ్ల్యూ కల్కి జీ తెలుగు డాట్ జి ఫైవ్ డాట్ కాం. తో లాగిన్ అయ్యి అదిరిపోయే బహుమతులు గెలుచుకోవచ్చని, ప్రతి కార్యక్రమాలను తప్పకుండా తిలకించాలని కోరారు.

# ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్. రామకృష్ణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ కౌలు రైతు సంఘం (సీపీఐ)జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈనెల 8న కౌలు రైతు సంఘం జిల్లా మహాసభ సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు అన్నగిరి కాటమయ్య , జములయ్య, రైతు సంఘ జిల్లా, అధ్యక్షులు చెన్నప్ప యాదవ, రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చిరుతల మల్లికారున ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటిలో ఎపి కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా రామాంజినేయులు రెండోసారి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ధన్యవాలు తెలిపారు. కౌలురైతుల సమస్యల పై పార్టీ ఆదేశాను మేరకు ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# 10వ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థు లకు గురవారం యుటిఎఫ్ నాయ కులు, సత్యన్న సేన కొక్కంటి క్రాస్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఒకపక్క ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ మరోపక్క విద్యార్థుల అభ్యు న్నతికి స్టడీ మెటీరియల్ ప్రచురించి అందజేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతి యేటా అత్యుత్తమైన ఆధునిక పద్ధతులు విద్యార్థులకు సులభ తరమైన అంశాలతో ప్రచురించిన ఈ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేసిన సత్యన్న సేన కొక్కంటి క్రాస్ టీంకు విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ నాయకులు బాలకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్పొరేషన్ల ఉద్యోగులకు

# అనంతలో అంతర్రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్





– ప్రారంభించిన విద్యుత్ శాఖ ఎస్ఈ కె.సంపత్‌కుమార్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కార్పొరేషన్ల అంతర్రాష్ట్ర పుట్ బాల్ టోర్నమెంట్ గురువారం అనంతపురము నగరంలోని ఆర్డీవో మైదానంలో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో ఏపీఎస్పీడీసీఎల్ నుంచి అనంతపురము, తిరుపతి, నెల్లూరు, కడప జిల్లా జట్లు, ఎన్టీపీఎస్(విజయవాడ) జట్లు పాల్గొన్నాయి. టర్నోమెంట్‌కు ముఖ్య అతిథులుగా విద్యుత్ శాఖ ఎస్ఈ, స్పోర్ట్స్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంపత్‌కుమార్ ,విద్యుత్‌శాఖ విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ చౌదరిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ శాఖలు ఉద్యోగులు ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడికి గురౌతుంటారని, ఈ క్రీడా టోర్నమెంట్‌లు నిర్వహించడం ద్వారా ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసాన్ని, ఒత్తిడిని దూరం చేయవచ్చునని తెలిపారు. ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో టోర్నమెంట్‌లో పాల్గొని తమ జట్లు గెలుపు కోసం ఆడాలని సూచించారు. అనంతరం జరిగిన తొలి పుట్‌బాల్ మ్యాచ్‌లో తిరుపతి–ఎన్టీపీఎస్(విజయవాడ) జట్లు తలపడగా ఎన్టీపీఎస్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో అనంతపురము –నెల్లూరు జట్లు తలపడగా అనంతపురము జట్టు విజయం సాధించింది. మూడవ మ్యాచ్‌లో నెల్లూరు– కడప జట్లు తలపడగా కడప జట్లు విజయం సాధించింది. నాల్గోవ మ్యాచ్‌లో అనంతపురము– ఎన్టీపీఎస (విజయవాడ) జట్లు తలపడగా అనంతపురము జట్టు గెలుపొందాయి. టోర్నమెంట్‌లో రెండవ రోజు అనంతపురము –తిరుపతి, ఎన్టీపీఎస్ (విజయవాడ)–నెల్లూరు, కడప–నెల్లూరు, తిరుపతి–కడప జట్లు తలపడతాయని ఎస్ఈ సంపత్‌కుమర్ తెలిపారు. టోర్నమెంట్‌లు విజేతలతో పాటు మొదటి మూడు స్థానాల్లో జట్లుకు బహుమతులు అందచేయడం జరుగుతుందని, ఈ టర్నోమెంట్ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను విద్యుత్ కార్పొరేషన్ల ఉద్యోగుల జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక చేయనున్నట్లు ఎస్ఈ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ఏఈఈ ఆపరేషన్ రాజశేఖర్, అనంతపురము ఏడిలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, అనంతపురము ఏఈలు పాల్గొన్నారు.

# ఉత్తరాయణ పుణ్యా కాలమే సంక్రాంతి..

## – పివిఎస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :తెలుగువారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదా యాలు, జీవన విధానంలో సంక్రాంతి పండుగ అత్యంత ప్రాముఖ్యమైనదని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలాన్ని మకర సంక్రమణగా మకర సంక్రాంతిగా పిలు స్తారని, హిందువులకు ఎంతో పవిత్రమైన పుణ్యకాలంగా భావించే ఉత్తరాయన పుణ్యకాలం ప్రారంభమవుతుందని, రైతాంగానికి ఎంతో ప్రాముఖ్యమైనదని గురువారం స్థానిక పీవీఎస్ పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి ముందస్తు వేడుకలలో పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు పేర్కొన్నారు . మానవాళికి అత్యంత అవసరమైన ఆహారం వివిధ పంటల రూపంలో రైతుల ఇళ్లకు సంక్రాంతి నాటికి చేరడంతో గ్రామ సీమలు కలకల లాడుతూ ఉంటాయ ని ఆయన అన్నారు. మకర సంక్రాంతి రోజున పగలు రాత్రి సమానంగా ఉండడం ప్రత్యేకత అన్నారు. మహాభారత యుద్ధంలో ఉత్తరా యణ పుణ్యకాలం ప్రారంభ సమయం లోనే భీష్ముడు ప్రాణాలు వదిలాడన్నా రు. పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆ రోజులలో గ్రామ సీమలలో ఎడ్లబండ్ల పోటీలు, కోడి పందాలు వంటివి నిర్వహించడం జరుగుతుందనీ, సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముందస్తు వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భోగి మంటలు వెలిగించి, రంగవల్లులతో తీర్చిదిద్ది, పాలు పొంగించి, గాలిప టాలు ఎగరవేసి, హరిదాసు కీర్తనలతో సంక్రాంతి వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రాంతీయ వ్యత్యా సాలు తొలగించి ఆంధ్ర ప్రదేశ్ లోని వాల్మీకి బోయలను తిరిగి ఎస్టీ జాబితాలో పునరుద్దీ కరణ గావించాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురు వారం తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మద్రాసు రాజధాని సమయంలో ఆంధ్రప్రదేశ్ లో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి కొనసాగే వారిని కారణాలు లేకుండా 1956–57 సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించడం అన్యా యం అన్నారు. పక్క రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిదర్శనం ఇప్పటికీ కర్ణాటక రాష్ట్రం బళ్ళారి ప్రాంతంలో మన వాల్మీకి ఆడబిడ్డలను వివాహం చేసుకుంటే వారికి కూడా కర్ణాటక రాష్ట్రం ఎస్టీ గా గుర్తింపు కల్పిస్తున్నద న్నారు. ఇలా పక్క రాష్ట్రాలలో వాల్మీకుల ను ఎస్టీలుగా గుర్తించినప్పుడు రాష్ట్రంలో కూడా ఎస్టీలుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆనంద్, మేకల శివప్రసాద్, ప్రమీల, రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షు లు వాల్మీకి అశోక్, శంకర, సుధాకర తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురువారం పుట్టపర్తి లో ని కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ చేతన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. తొలుతగా ఆయన కలెక్టర్ చేతన్ కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతరం ఆయనకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు గుండుమల తిప్పేస్వామి తెలిపారు.



## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా...

# తక్షణమే రాజీనామా చేయాలి

**భారతరత్న అంబేద్కర్ పట్ల అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల పార్లమెంట్ వేదికగా కేంద్ర హెూం మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయనను అవమానించడమేనని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తక్షణమే భారతజాతికి క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. అమిషా అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ ఉరవకొండ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రధాన రహదారి వెంబడి గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. వై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించడంతో యావత్ జాతి ఆయనకు రుణపడి ఉన్నామని గుర్తు చేశారు. రాజ్యాంగం ఉండడం వల్లే అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులు అనుభవిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం స్ఫూర్తితోనే ప్రస్తుత పాలకులు ఉన్నతమైన పదవులు అనుభవిస్తున్నట్లు గుర్తు చేశారు. అలాంటి మహనీయుని పట్ల కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అణుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ప్రదాత బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి ఆయనను అవమానించిన అమిత్ షా కేంద్ర హెూం మంత్రి పదవికి అనర్హులని, ఆయన తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నక్కలపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో మొదలైన పోతన సప్తాహ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమంలో భాగంగా గురువారం, 9వ తేదీన ప్రథమ స్కంధం – అశ్వత్థామ పరీక్షన్మహారాజ ఘట్టంను శ్రీ విద్యానికేతన్, కణేకల్ క్రాస్ విద్యార్థులు ఆలపించారు. నక్కలపల్లి గ్రామ శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధతో మన సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించుకునే ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దత్త రాజ మునీంద్ర స్వామి అనంతపురం, నాగేశ్వర్ రెడ్డి పాపం పల్లి, అశ్వర్థనారాయణ మరియు శ్రీ కనేకల్ క్రాస్ విద్యార్థులు మరియు తెలుగు టీచర్ చంద్రప్ప, నక్కలపల్లి భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేల్పుమడుగు పొలాల్లో పప్పుశనగ పంట కోత ప్రయోగాలు

**మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం వేలుమడుగు గ్రామ పొలాల్లో మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతుల సమక్షంలో పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. గురువారం ఏవో హెచ్. పెన్నయ్య వ్యవసాయ సిబ్బందితో కలిసి పప్పు శనగ పంట దిగుబడి లెక్కించారు. గ్రామానికి చెందిన టి. పి ప్రమీలమ్మ తన సొంత పొలంలో సాగుచేసిన పప్పు శనగ పంటను తొలగించి దిగుబడి లెక్కించారు. 5 లి5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న పప్పు శనగ పంటను తొలగించి లెక్కించగా 2.4 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా జనార్ధన్ పల్లి గ్రామానికి చెందిన ముప్పారపు సోమనాథ్ సర్వే నంబర్ 139...సి పొలం లో 5లి5 విస్తీర్ణంలో పంట తొలగించి లెక్కించగా 1.960 కేజీల దిగుబడి వచ్చినట్లు ఏవో హెచ్. పెన్నయ్య వెల్లడించారు. పంట కోత ప్రయోగాల్లో భాగంగా సమాంతర దిగుబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పు మడుగు సర్పంచ్ తిప్పారెడ్డి, జనార్ధన్ పల్లి సర్పంచ్ జనార్ధన్, గ్రామ వ్యవసాయ సహాయకులు కుల్లాయి నాయక్, ఎంపీ ఈవో శివ లత, ఇన్సూరెన్స్ ఏజెంట్ హరి, గ్రామ సర్వేయర్ నాసిర్ హుస్సేన్, యుగేందర్, భీమేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వడ్డే ఓబన్న జయంతిని జయప్రదం చేయండి

**గుత్తి, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సమరము జరిపిన పోరాట వీరుడు వడ్డే ఓబన్న జయంతిని జయప్రదం చేయాలని వడ్డే సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేల 11వ శనివారం జరిగే వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకల్లో భాగంగా సూర్యవంశ వడియా రాజుల సంఘం అద్వర్యం లో నాయకులు గురువారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కోవేలకుంట్ల రేనాటి గడ్డ ప్రాంతములో బ్రిటిష్ వారి నిరంకుశపాలనకు వ్యతిరేకంగా సమరము జరిపిన పోరాట వీరుడు. తెల్లదొరల గుండెల్లో దడ పుట్టించిన రేనాటి వీరుడు ఉయ్యాల వాడ నరశింహ రెడ్డి సైన్యానికి సర్వ సైన్యాధ్యక్షుడు .నమ్మిన ప్రాణ స్నేహితుడు కు మాట ఇచ్చి మరణం పొందే వరకు వెంట వుండి కల్మశం లేని ధృడత్వం కలిగిన ధృవతార వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకల ను నిర్వహిస్తున్నాట్లు వారు తేలిపారు.. ఈ జయంతి వేడుకలను మండల వడ్డే కులస్తులు కు సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యవంశ వడియా రాజుల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ డి.లక్ష్మీదేవి, అద్యక్షులు పీట్ల చిరంజీవి, నాయకులు చంద్ర రామాంజినేయులు, వేంకటేశు, శ్రీనివాసులు, నాగరాజు, రమేష్, వీరాంజీనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



యూత్ ఎన్విరాన్మెంట్ సర్వీస్ టీం స్వచ్ఛంద సేవకులు సదాశివ హరీష్ షణ్ముఖ అక్షయ నూర్ శివ చరణ్ ఆధ్వర్యంలో కూడేరు సమీపంలోని వంకలో ప్లాస్టిక్ కవర్లు సంచులు చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను వంకలు పార వేయకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

–అనంతపురం విద్య మేజర్ న్యూస్

## రాధాస్వామి పాఠశాలలో కన్నుల పండువగా సంక్రాంతి వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీరాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందుగా సంక్రాంతి వేడుకలను కనుల పండుగ నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ టీ రాజు తెలిపారు. శుక్రవారం నుండి సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు ఆధ్వర్యంలో పచ్చ తోరణాలు, కొబ్బరి ఆకులతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొల్పి రంగు, రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలు పెట్టి ముందుగానే సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగుప్రజల్లో అత్యంత గొప్ప పండుగ అయిన సంక్రాంతి ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ పేర్లతో మూడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి పండుగ ప్రత్యేకత దాని చరిత్రను తెలియజేశారు. అనంతరం పలువురు విద్యార్థులకు భోగిపళ్ళు పోసి సంతోషంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మారుతి, రంగనాయకులు, హనుమంత నాయుడు, దిలీప్, లక్ష్మణమూర్తి, ఉమాదేవి, తేజస్విని, సౌమ్య, శిల్ప, యామిని, కేరళ ఉపాధ్యాయులు అంకోల చిన్ను, స్నేహ పలువురు తల్లిదండ్రులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత, విలువలకు చిరునామా.. విలువల బడులే!!



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సామాజిక బాధ్యత విలువల చిరునామా విలువల బడులేనాని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు చిన్నతనం నుండి విలువలతో కూడిన విద్యను అభ్యసించేందుకు సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విలువలబడులను నిర్వహిస్తున్న తెలిసినదే. మండల పరిధిలోని మాయ దార్లపల్లి గ్రామంలో గురువారం నూతన విలువల బడిని ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర, ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రనేత నలపుల విజయ్ భాస్కర్ విలువల బడిని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి కంప్యూటర్ కాలంలో టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో విలువలు కనుమరుగవుతున్న, ఈ కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక చైతన్యం, సామాజిక స్పృహ, పెద్దలపై గౌరవం, పర్యావరణం పై అవగాహన విద్యార్థుల్లో నింపడం కోసం విలువల బడులు ఎంతో ఉపయోగపడతున్నాయని, ఇంత మహెూన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రముఖ గాయకుడు ఎస్కే లెనిన్ బాబు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషపరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, మైలార్ విలువలబడి, ట్రస్ట్ ప్రతినిధి చరణ్, కోఆర్డినేటర్లు రఘువీరా, శ్రీకాంత్, దిలీప్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజల దేవుడిగా కొలవబడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాల ని కుందుర్పి మండల కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ముందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కన్వీనర్ బొజ్జప్ప ఆధ్వర్యంలో బాపూజీ జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని లేదా మంత్రివర్గం నుంచి అమిత్ షాను బర్తరాపు చేయాలని డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ విశ్రాంత రెవెన్యూఅధికారి తిప్పేస్వామి, కాంగ్రెస్ నాయకులు వైహెచ్ రామాంజనేయులు, తెనగల్లు చిక్కన్న, కృష్ణాపురం బొట్టు ఆంజనేయులు, నిజవల్లి గోపాలు, చిత్తప్ప, ఈరన్న పరసురన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుమల సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

### - కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మధుసూధాన్ రెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైఫల్యమే తొక్కిసలాటకు దారి తీసినట్లు తెలుస్తోంది. తొక్కిసలాటలో శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు మృతి చెందడం పై కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మధుసూధాన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం టోకెన్లు జారీ చేస్తున్న సందర్భంగా శ్రీవారి భక్తులు తొక్కిస్తాలాటలో చనిపోవడం చాలా దురదృష్టకరం భక్తులకు అందించే సేవలు అత్యంత పవిత్రమైనవి, శ్రీవారి భక్తులకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసి ఉంటే ఇలాంటి సంఘటన జరిగే అవకాశం ఉండేది కాదన్నారు పరమపవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజు దర్శనానికి లక్షలాది మంది భక్తులు వస్తారు ఎందుకు ఏర్పాట్లు చేయలేకపోయారు?.రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యం వల్లే తిరుపతిలో ఇలాంటి దుర్ఘటన జరిగింది. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా మరియు టీటీడీలో శాశ్వత ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలి . గాయపడిన వారికి 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందిస్తూ మెరుగైన వైద్య అందించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని అనంతపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ మోడల్ పేపర్ పుస్తకాల వితరణ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం పదవ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు గాండ్లపెంటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సి ఎస్. ఇస్మాయిల్ ఆజాద్ పదో తరగతి విద్యా ర్థులకు యూటీఎఫ్ మోడల్ పేపర్స్ ను గత ఆరు సంవత్స రాలగా పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సమద్, ఎంఈఓ శ్రీకృష్ణ నాయక్ , యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఈ మోడల్ పేపర్స్ ను ఉపాధ్యాయుల యొక్క సూచనల మేరకు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు పామిడి ముంతాజ్,గంగాధర ,విశ్వనాథ్ రెడ్డి, చిన్నప్పయ్య ,మన్సూర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రానికి పదివేలు విరాళం అందజేత



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి ఆలయము ఆవరణంలో ఉన్న అన్నదానా సత్రానికి వైసిపి నాయకుడు మానేంపల్లి రామాంజనేయులు అతని జన్మ దినం సందర్భంగా అన్నదాన సత్రానికి 10000 రూపాయలు విరాళం అందించాడు. అలాగే అన్నదాన సత్రం కమిటీ సభ్యులు వైసీపీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నదా న కమిటీ సభ్యులు వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, వైసిపి నాయకుడు నిసార్ పాల్గొన్నారు.

## డివిడిబిఎస్ చిన్మయ విద్యాలయాలో 56వ వార్షికోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని డివిడిబిఎస్ చిన్మయ విద్యాలయాలో 56వ వార్షికోత్సవం, చిన్నారులకు ఉచిత విద్య అందిస్తున్న చిన్మయ హరిహర విద్యాలయం లో 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు వేదిక్ చాంట్ తో మొదలై వివిధ నృత్యాలు ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పూజ్యనీయులు శుభదానంద మాతాజీ ,మండల విద్యాశాఖాధికారి గంగప్ప ,విద్యాలయ మేనేజ్మెంట్ ,చిన్మయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




### భారత రాజ్యాంగాన్ని కాపాడాలి..

## అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - అనంతపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి డిమాండ్

**అనంతపురం మేజర్ న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నాడు ఆంధ్రప్రదేశ్ పి సీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండనియోజకవర్గం జై బాపూ జై భీమ్ జై సమ్మిదాన్ అనే కార్యక్రమం స్థానిక ఉరవకొండపట్టణం నందు అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో ఆర్ అండ్ బి బంగ్లా నంచి టౌన్ టవర్ క్లాక్ కూడలి వరకు జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ అవి స్లోగన్ ఇచ్చుకుంటూ అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారత రాజ్యాంగాన్ని కాపాడాలని అమిత్ షా ని మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. వై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని తూట్లు పడస్తూ ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి పార్టీ వారి సొంత అజెండాతో సావర్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసే విధంగా అమీత్ షా మాటలు మరియు బిజెపి పాలన అమలు



చేస్తూ ఉన్నారని అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ ఎన్నిసార్లు ఈ పేర్ని తలుచుకుంటే అంబేద్కర్ ని అనుచిత వ్యాఖ్యలు నిరసనగా మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

### వడ్డే ఓబన్న జయంతిని కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల...

## హర్షం వ్యక్తం చేసిన వడ్డెర నాయకులు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** : మొదటి తరం స్వతంత్ర సమర యోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి ని ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించాలి అని జిఓ విడుదల చేయడం పై తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప హిందూపురం బీసీ సెల్ ప్రెసిడెంట్ వడ్డెర సంఘ నాయకులు దుర్గ నవీన్, దుర్గ నాని, వడ్డే ప్రసాద్, సంఘం అధ్యక్షులు వడ్డే రంగప్ప, అక్కులప్ప నాగరాజు సునీల్ కుమార్ వెంకటేష్, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రము లో ఉన్న వడ్డెరలను గుర్తించి వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి జనవరి 11వ తేదీన రాష్ట్రములోని అన్ని జిల్లా కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలి అని అన్నారు. వడ్డెరలను గుర్తించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు స్థానిక



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, రాష్ట్ర బీసీ మినిస్టర్ సవితమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంగం నాయకులు పరిగి హనుమప్ప, శివగోవింద, మంజునాథ్, నందిష్, గంగాధర్, గురుశంకర్, జయచంద్ర, మురళి, హర్షవర్ధన్, శివ, వెంకటరమణప్ప, కేంచప్ప, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఆదర్శ పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని ఆదర్శ పాఠశాల వసతిగృహంపై వచ్చిన వార్తా కథనాలకు మండల విద్యాశాఖ అధికారి ఖాదర్ వలీ స్పందించారు. గురువారం ఉదయం ఆదర్శ పాఠశాల వసతిగృహానికి ఎంఈఓ ఖాదర్ వలీ స్వయంగా వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. వార్తా కథనాల్లో వచ్చిన ప్రతి ఒక్కటి వాస్తవాలు అని పేర్కొన్నారు. వసతి గృహంలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యిందని, బిల్డింగ్ శిథిలావస్థకు చేరిందని, కిటికీలకు తలుపులు లేవని, మరుగుదొడ్లకు తలుపులు విరిగి ఉండడం గమనించినట్లు పేర్కొన్నారు. వసతి గృహంలో ఉంటున్న 90 మంది విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఒక్కొక్క రోజు ఉడికీ ఉడకని భోజనం వడ్డిస్తుండడం కూడా బాలికలు తెలిపినట్లు ఖాదర్ వలీ తెలిపారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు వసతి గృహంపై పర్యవేక్షణలోపం పూర్తిగా కనిపించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్పకు పంపుతున్నట్లు ఎంఈఓ ఖాదర్ వలీ పేర్కొన్నారు.

## శ్రీవారి భక్తులు చనిపోవడం చాలా బాధాకరం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: తిరుపతిలో తొక్కిస లాట కారణంగా శ్రీవారి భక్తులు మృతి చెందడం బాధాకర మనిబిజెపి మైనార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ అన్నారు. మృతుల కుటుంబా లకు ప్రగాఢ సాను భూతి ప్రకటించారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనార్థం టోకెన్ కోసం లక్షలా దిగా భక్తులు వస్తారని అంచనా ముందుగానే ఉన్నప్పటికీ టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యం గా ఉండడం కారణంగానే సంఘ టన జరిగినట్లు ఆరోపించారు. తొక్కి సలాటలో మరణించిన ప్రతి కుటుంబానికి టీటీడీ లో ఉద్యోగం ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రానున్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా చూసు కోవాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలక మండలి, ప్రభుత్వంపై ఉందని, భక్తుల విషయంలో ఏమాత్రం అలసత్వం తగద న్నారు. కార్యక్రమంలో మండల బిసి మోర్చా అధ్యక్షుడు వెంకట రమణ,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్ బాషా తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం గంటల మారెమ్మ కనుమ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో ఓ వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాగేపల్లికి చెందిన శంకరప్ప, గీతమ్మ భార్యాభర్తలు తమ ఇద్దరు పిల్లలతో కలిసి అంత్యక్రియలకు వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి బాగేపల్లికి వెళు _న్నారు. వీరు గంటల మారమ్మ కనుమ వద్ద హైవే పనులు జరుగుతుండగా ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ వాహనం వెనుక వీరిని గమనించని టిప్పర్ డ్రైవర్ లారీని వెనుకకు వెళ్ళగా ద్విచక్రవాహనంటిప్పరుకుతగిలి శంకరప్ప కుడి కాలు పూర్తిగా



విరిగిపోయింది. గీతమ్మ తన ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాల పాలయ్యారని తెలిపారు. క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పుట్టపర్తి రూరల్ పోలీసులు తెలిపారు.



# విద్యార్థులలో సంక్రాంతి సంబరం...

**– నూతన దుస్తులు పంపిణీ చేసిన నిత్య సురభి చైర్పర్సన్ నిర్మల మురళి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ నిర్మల మురళి నూతన దుస్తులు పంపిణీ చేసి సంబరాలు నింపారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు శ్రీనివాసులు ఆయన సతీమణి ధనలక్ష్మి సహకారంతో స్థానిక కొవ్వూరు నగర్ ఏయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో చదువుతున్న 8వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను అందజేసినట్లు నిర్మల మురళి తెలిపారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో అన్నదానం చేశారు. అనంతరం విద్యార్థులకు నైతిక విలువల గురించి నిర్మల మురళి చక్కగా వివరించారు. సెలవులలో సమయాన్ని వృధా చేసుకోకుండా చదువు పట్ల కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామని, ఎన్ఎస్ వాణిశ్రీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్ సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ పండుగ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎం.పీ శ్రీనివాసులు, సి. కరుణాకర్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. లావణ్యరామ్ పండగ యొక్క గొప్పతనాన్ని, సంక్రాంతి విశిష్టతను, రైతుల పండుగగా మనం ఎందుకు జరుపుకుంటామో అనేది, పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలను ఎలా గౌరవించాలో తెలియజేశారు. పిల్లలందరూ సాంప్రదాయక దుస్తులతో పాటు సీతారాములు రాధాకృష్ణులు, సత్యభామ, గోపిక, గోదాదేవి-రంగనాథులుగా, హరిదాసులు పాడిపంటలు పండించే రైతులుగా అలంకరించుకొని రావడం మరింత అందాన్ని చేకూర్చింది. నాలుగు రోజులుగా జరుపుకునే భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండగలను పిల్లలందరూ ఆటపాటలతో భోగిమంటలు, ముగ్గులు, భోగి పళ్ళు, హరిదాసు గంగిరెద్దులతో కొత్త క్రాంతిని అందించారు. చివరిగా పిల్లల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పూజ చేసి ప్రసాదాలు స్వీకరించి హర్షం వ్యక్తం చేస్తూ సాయి విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# నవభారత్‌లో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నవభారత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు గురువారం అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి హాజరయ్యారు. హరిదాసు వేషధారణ గంగిరెద్దు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా భోగిమంట వేసి వాటి చుట్టూ విద్యార్థులు నృత్యాలు చేశారు. అలాగే విద్యార్థినిలు ఎంతో చక్కగా రంగవల్లులను వేసి అలంకరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శశిభూషణ్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి అనిత ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# వడ్డే ఓబన్న జయంతిని..అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

**– హర్షం వ్యక్తం చేసిన వడ్డెర సంఘం నేతలు**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : మొట్టమొదటగా స్వాతంత్ర్య సమర యోధుడు, బ్రిటీష్ వారితో పోరాడి వీర మరణం పొందిన వడ్డే ఓబన్న జయంతిని ఈనెల 11వ తేదీన నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే కుంచపు వెంకటేశులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే అంజినప్ప ఆధ్వర్యంలో సంఘం నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి వడ్డే కుంచపు వెంకటేశులు, వడ్డే అంజినప్పతోపాటు సత్యసాయి జిల్లా టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగి హనుమయ్య, వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జరపడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు



తెలియజేశారు. అలాగే ఈనెల 11వ తేదీ జరగబోయే వడ్డే ఓబన్న జయంతికి రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కుల బంధువులందరూ ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్లకు గుర్తించి భవిష్యత్తులో ఎస్టీ జాబితాలో చేర్చడానికి కూడా కృషి చేస్తుందన్న ఆశాభావం ఉందన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు లక్ష్మన్న, ఉంగరాల శీన, మంజునాథ్, ప్రసాద్, ఉదయ్ శంకర్, సుధాకర్, నాగేష్, నాగభూషణం, వెంకటరమణ, సుబ్బరాయుడు, లాడ్జ్ ప్రసాద్, వెంకట్రాముడు, రామకృష్ణ, హనుమంతు, గంగరాజు, రాము, శంకర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల పట్ల బాధ్యతగా వ్యవహరించండి..

**– రైతు సేవా కేంద్రం సిబ్బందితో ఏడిఏ సమావేశం**

లేపాక్షి, మేజర్ న్యూస్ : నిత్యం వ్యవసాయాన్ని సాగు చేస్తూ సలహాలు, సూచనలు కోసం వచ్చే రైతన్నల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారికి సహాయ సహకారాలు అందించాలని హిందూపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ పేర్కొన్నారు. స్థానిక మండల వ్యసాయా శాఖ కార్యాలయం లో వ్యవసాయాధికారి శ్రీలత అధ్యక్షతన రైతు సేవా కేంద్రం సిబ్బందితో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గురువారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖలో కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలు, వివిధ పథకాలపై ఆయన సమీక్షించారు. అనంతరం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రాగికి కనీస మద్దతు ధర రూ.4290లు క్వింటాల్కు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్లో కందులు పండించిన



రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7550లు క్వింటాకు కనీస మద్దతు ధర ప్రకటించారని తెలిపారు. వరి పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకుని పంట భీమా పొందుటకు అర్హత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల డిమాండ్ – అనంతపురంలో నిరసన

**అనంతపురం మేజర్ న్యూస్ :** పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో అనంతపురం అర్బన్ నియోజకవర్గం అనంతపురం జిల్లా అనంతపురం భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన ఉన్నతమైన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సౌమ్యవాదం లౌకికవాదం గణతంత్ర రాజ్యం అనబడే నాలుగు స్తంభాల మీద న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అనబడే నాలుగు దూలాల మీద భారత రాజ్యాంగం నిర్మించడం జరిగింది బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం నిర్మించబడడం జరిగింది. అటువంటి మహానీయుని భారత రాజ్యాంగ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ తక్కువ చేస్తూ బిజెపి అగ్ర నాయకులు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత పార్లమెంట్లో వ్యాఖ్యానించడం దురదృష్టకరం. అమీషా భారత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలి కేంద్ర మంత్రివర్గం నుండి వైదొలగాలి లేకపోతే ప్రధానమంత్రి అమీత్ షాను మంత్రివర్గం లో నుంచి భర్తరాఫ్ చేయాలని అనంతపురం నియోజకవర్గ అమీషా



భారత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలి కేంద్ర మంత్రివర్గం నుండి వైదొలగాలి లేకపోతే ప్రధానమంత్రి అమీషాను మంత్రివర్గంలో నుంచి భర్తరాఫ్ చేయాలని అనంతపురం నియోజకవరగ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానింపజేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాదాల చెంతన విజ్ఞప్తి రూపంలో అందజేయడం జరుగింది. కార్యక్రమానికి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారిక జయంతిగా ప్రకటించడంపై హర్షం

**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘము నాయకులు పల్లపు యన్ రాజేష్ బాబు**

మడకశిర, మేజర్ న్యూస్ : మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు శ్రీ వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక జయంతిగా ప్రతి ఏటా నిర్వహించాలని జీవో విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘము నాయకులు పల్లపు యన్ రాజేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు యన్ రాజేష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకి అధికారిక జీవో విడుదల చేసిందన్నారు. ఈ నిర్ణయం పై రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర



సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని అలాగే ప్రభుత్వం హామీ ఇచ్చిన విధం గా వడ్డెర కులమును ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి కృషిచేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విలేకరులను దూషించిన అధికారి క్షమాపణ చెప్పాలి

–సిపిఐ నాయకుల డిమాండ్

**పుట్లూరు మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలం కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విలేకరులను దూషించిన ప్రభుత్వ అధికారి విలేకరుల క్షమాపణ చెప్పాలని చెప్పి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది. సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య మాట్లాడుతూ

పుట్లూరు మండలంలోని ఈవోఆర్‌డి జిలాన్ భాష మీడియా వారిని నోటికొచ్చినట్లు దుర్భాషలాడడం దారుణం, మీడియా లో పనిచేస్తున్న సోదరులు అనునిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండి అధికార పార్టీ అయినా, ప్రతిపక్షమైన, రాజకీయ నాయకులు అక్రమాలకు పాల్పడిన, ప్రభుత్వ అధికారులు ప్రజలకు సరైన సేవలు అందించకపోయినా ప్రజల పక్షాన ఉండి అనునిత్యం ప్రజల తరఫున పోరాడే పత్రిక విలేకరులను ఇలా దుర్భాషలాడదాం ఎంతవరకు కరెక్ట్ వెంటనే పత్రికా విలేకరులకు ఈవో ఆర్ డి జిలాన్ భాష క్షమాపణలు చెప్పాలి, మరోసారి ఇలా పత్రిక విలేకరులైన గాని, ప్రజలపై గాని దురుసుగా వ్యవహరిస్తే మీపై జిల్లా



కలెక్టర్ కు అర్జీ ఇవ్వాల్సి వస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీగా ఈవో ఆర్డీ ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో–ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, రాజు, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షుడు, ఓబులపతి, తక్కల్లపల్లి శాఖ కార్యదర్శి బాలు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# పీవీకేకే ఇన్స్టిట్యూట్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సాంకేతిక విద్యా రంగంలో ఆధునికతను ప్రోత్సహిస్తున్న పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సంప్రదాయాల పరిరక్షణలోనూ అగ్రగామిగా నిలిచింది. ఈ క్రమంలో సంస్థ ప్రీ–సంక్రాంతి ఉత్సవాలను సంక్రాంతి సంబరాలు పేరుతో ఘనంగా నిర్వహించింది. గ్రామీణ భారతీయ సౌందర్యాన్ని, సంక్రాంతి పండుగ ప్రత్యేకతను విద్యార్థులు అనుభవించడానికి ఈ కార్యక్రమం గొప్ప వేదికగా నిలిచింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ పల్లె కిషోర్ సంప్రదాయ ప్రకారం కొబ్బరికాయ కొట్టడంతో ప్రారంభమయ్యాయి. విద్యార్థులు తమ ప్రతిభను సాంస్కృతిక నృత్య ప్రదర్శనల ద్వారా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతిలో కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఇది రైతుల కష్టానికి గుర్తుగా మనం జరుపుకునే పర్వదినమని స్పష్టంగా తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా బండి రమేశ్ బాబు వైస్ ప్రిన్సిపాల్ డా. పి. దీప్తి జోర్దన, కళాశాల ఏ ఓ డా. కె. మనోహర్ రెడ్డి, ఎస్ఏసీ కన్వీనర్ శ్రీ ది. ఆనంద్, డబ్ల్యూఈసీ కన్వీనర్ డా. ఏ. పావని, కో–కన్వీనర్లు మనోజ్ కుమార్, వై. మమత, హెచ్ అండ్ ఎస్ విభాగం అధిపతి డా. టి. నరసప్ప ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న సంక్రాంతి
# ముగ్గుల పోటీలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్ లో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో, శ్రీ షిరిడి సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అధ్యక్షులు వీరనారాయణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు వీరనారాయణ మాట్లాడుతూ ఈ పోటీల్లో 20 మంది మహిళలు పాల్గొనడం జరిగిందని, ముగ్గుల పోటీలలో ప్రతిభ ఘనపరిచిన వారికి బహుమతులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో మొదటి బహుమతి ప్రసన్నలక్ష్మి, ద్వితీయ బహుమతి పావని, తృతీయ బహుమతి కళావితులకు ఆలయ కమిటీ ప్రతినిధులు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టిసి నారాయణరెడ్డి కోశాధికారి జయ సూర్యనారాయణ, డైరెక్టర్లు సూర్యప్రకాశ్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమ శాఖ
# అసిస్టెంట్ డైరెక్టర్‌కు స్పందన ఆర్గనైజేషన్ చరణ్ శుభాకాంక్షలు..

**పారా అథ్లెటిక్ పోస్టర్లు ఆవిష్కరణ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్పందన ఆర్గనైజేషన్ ఫౌండర్ సీఈవో చరణ్ ఇటీవల నూతనంగా నియమితులైన అనంతపురం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్పందన ఆర్గనైజేషన్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 పోటీలకు సంబంధించిన పోస్టర్లను అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో చరణ్ నంద, భాస్కర్ రెడ్డి నాగరాజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## దాతకు సన్మానం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యా ర్థుల కోసం ఎస్ టి యు రూపొందించిన స్టడీ మెటీరియల్ విధ్యార్థులకు పంపిణీ చేసిన గీర్వాణి స్వచ్ఛంద సంస్థ అధినేత గంగ శేఖర్ ను ఎస్ టి యు నాయకులు ఉపా ధ్యాయుని ఉపాధ్యా యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్, ఎంఈఓ సుబ్బిరెడ్డి, ప్రధానోపా ధ్యాయురాలు శిరీష, జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, శివయ్య, మురళి, సందీప్, గోవర్ధన్ రెడ్డి,రహీం, రమ ణయ్య, వెంకటరమ ణారెడ్డి,షఫీ,ముషీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్ , జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్ నసీమా మృతి పై అనుమానాలున్నాయి..

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సిఐటియు నాయకులు**

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం మోడల్ కాలనీ కి చెందిన ఆశ వర్కర్ నసీమా మృతిపై అనుమానాలు ఉన్నాయని పోలీసులు నిష్పాచాతంగా విచారణ చేసి నసీమా ఆత్మహత్య కాదు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరణ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని పోలీస్ వారు సమగ్ర విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య, జిల్లా సహాయ కార్యదర్శి రాధమ్మ, జిల్లా కమిటీ సభ్యులు అంజమ్మ, జిల్లా నాయకురాల్లో ముంతాజ్, శబరి, సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జోతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్**

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** దేశ ఐక్యత, లౌకికవాదం, సమభావాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇక్యతగా నిలచిన వేళ పార్లమెంటులో పూజ్యులు, యుగపురుషులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఖండించారు. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అద్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా సూచనల ప్రకారం నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయాతుల్లా నేతృత్వంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబూసయిధ్, సీనియర్ నాయకులు రవూఫ్ ఆద్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ భూమిని అసైన్మెంట్ వేస్ట్ ల్యాండ్ కింద నమోదు చేయాలి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం బూదిలి గ్రామం రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 635–3 విస్తీర్ణం 3.80 సెంట్లు ప్రభుత్వం భూమిని ఈడిగ చలపతి కుమారుడు ఇ రవి అనే వ్యక్తి అక్రమంగా వెబ్ ల్యాండ్ నందు నమోదు చేయించుకున్నారని ఇదే గ్రామానికి చెందిన వెల్లి లక్ష్మీపతి అనే వ్యక్తి గురువారం తమశీల్దారు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం రికార్డులన్నీ పరిశీలన చేసి అతను అక్రమంగా ఆన్లైన్ నందు ఎక్కించుకున్న అసైన్మెంట్ వేస్ట్ ల్యాండ్ (యుఎడబ్ల్యు) తిరిగి అసైన్మెంట్ వేస్ట్ ల్యాండ్ కింద వెబ్లైన్ నందు నమోదు చేయాలని తహశీల్దార్‌కు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.



## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వల్లెపు వెంకట సాయినాథ్



నార్పల,మేజర్ న్యూస్ : ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి ఎన్నో పోరాటాలను చేసి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి ఎన్నో వేలమందిని వీరులుగా తయారు చేసి ఒక గొప్ప దళంగా తీర్చిదిద్దిన యోధుడు రేనాటి వీరుడు మొట్టమొదటి స్వాతంత్ర్య సంగ్రామానికి ఆద్యుడు వడ్డే ఓబన్న అని వడ్డే ఓబన్న వడియరాజుల సైన్యం వ్యవస్థాపకుడు కవి రచయిత ఉపాధ్యాయుడు వల్లెపు వేంకట సాయినాథ్ తెలియజేశారు. అటువంటి గొప్ప వీరుడిని జననం 11 వ తేదీన ఆయన త్యాగాలను ఆయన పోరాటాలను దేశ ప్రజల కోసం భరతమాత స్వాతంత్ర్యం కోసం అని ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలియజేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి తెలుగు బిడ్డ ముఖ్యంగా వడ్డెర జాతిలో జన్మించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆయనను స్మరించుకోవాలని తెలిపారు. ఎందరో వడ్డెర జాతి నాయకులు వడ్డే ఓబన్న ఆరవ తరం వారసుడు మంజుల బాల నరసింహులు ఎంతో త్యాగం చేసి,మరెందరో వడ్డెర ముఖ్య నాయకుల కృషి ఫలితంగా నేడు కూటమి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని తెలపడం సంతోషకరమని తెలియజేశారు. అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి వడ్డే ఓబన్నకి సముచిత స్థానం కల్పించి గౌరవించడం ఎంతో హర్షదాయకమని వల్లెపు వెంకట సాయినాథ్ హర్షం వ్యక్తం చేశారు.

## తిరుపతి సంఘటనకు టిటిడి బాధ్యత వహించాలి...

**- మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి...**

**- అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ డిమాండ్..**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకు డైన వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవాలన్న భక్తుల అభిలాషకు తగ్గట్టుగా తిరుమలలో భద్రత ఏర్పాట్లు చేయకపోవడం సిగ్గుచేటు. తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీని అంచనా వేసి పటిష్ట భద్రతా చర్యలు తీసుకుని ఉంటే ఈ దురదృష్ట సంఘటన జరిగేది కాదు. ఈ ఘటనకు టిటిడి ఈవో చైర్మన్ బాధ్యత వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వీరిపై తక్షణమే వేటు వేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వడంతో పాటు ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని పృథ్వీ కోరారు.

## తాడిమర్రి గ్రంథాలయం తనిఖీ



తాడిమర్రి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని తాడిమర్రి శాఖా గ్రంథాలయాన్ని గురువారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమ తనిఖీ చేశారు. ఈ వార్షిక తనిఖీలో భాగంగా శాఖా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ పన్ను వివరములు పెండింగ్లో ఉన్న గ్రంథాల య పన్ను బకాయి నేను వెంటనే వసూలు చేయుటకు కృషి చేయాలని గ్రంథాల అధికారి తెలియజేయడం జరిగింది. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయ పనితీరు గురించి అడిగి తెలుసుకుని గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములను చదివి విజ్ఞానవంతులు కావాలని ఆమె పాఠకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి సీనా నాయక్ గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు

## రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో చీని ఆధారిత పరిశ్రమ ఏర్పాటుపై రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి ఐ.ఎఫ్.ఎస్ శేఖర్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారులు ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. యువగలంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారంగానే ఈ చీని పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నందుకు రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ డ్యామ్ ఆయకట్ట సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, గెట్ కృష్ణారెడ్డి , కన్వీనర్ పాండు ,తాసిల్దార్ఈరమ్మ, ఎంపీడీవో యోగానంద రెడ్డి ఏవో సోమశేఖర్ , హెచ్ ఓ రత్నాకర్ బాలకృష్ణ చల్ల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి పిలుపుమేరకు ఎమ్మార్వో ఎస్ షావుద్దీన్ కి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలని వాల్మీకి బోయల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బుచ్చయ్య గారి పల్లి జయరాం మాట్లాడుతూ ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలని గత 70 సంవత్సరాలుగా వాల్మీకులు పోరాటం చేస్తున్నారని మా పక్క రాష్ట్రాలైన కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో వాల్మీకి బోయలు ఎస్టీలు గాను ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం తూర్పుగోదావరి విశాఖపట్నం వంటి కొన్ని జిల్లాలలో ఎస్టీలు గాను రాయలసీమ కోస్తా కొన్ని ప్రాంతాలలో మాత్రమే బీసీ జాబితాలో ఉండడం దురదృష్టకరమని ఇది మా అభివృద్ధికి గొడ్డలి పెట్టవంటిదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు కృషి చేయాలని కోరుతున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు బుచ్చయ్య గారి పల్లి జయరాం సత్యసాయి జిల్లా వాల్మీకి యువత అధ్యక్షులు చింతకాయల సాయికుమార్ బుకపట్నం వాల్మీకి రామాలయ కమిటీ ప్రెసిడెంట్ గొర్ల రవికుమార్ మానేని బాలరాజు దూపంపల్లి చెన్నుడు ఆర్ వి ఎస్ ఎస్ మండల అధ్యక్షులు ఫోటో స్టూడియో సూరి కొండాపురం మల్లికార్జున వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అర్బన్‌లో కొనసాగుతున్న శాశ్వత సభ్యత్వాల నమోదు

**- 45వ డివిజన్ చరిత శాశ్వత సభ్యత్వం స్వీకరణ**

**- చరితను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శాశ్వత సభ్యత్వాల నమోదు కొనసాగుతోంది. తాజాగా 45వ డివిజన్ కు చెందిన మహిళా నాయకురాలు చరిత లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. అర్బన్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆమెకు శాశ్వత సభ్యత్వ నమోదు కార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా చరితను ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందించారు. తెలుగుదేశం పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పని చేస్తున్న వారు శాశ్వత సభ్యత్వ నమోదు తీసుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వాల నమోదులో చురుగ్గా పని చేయాలని సూచించారు. మరోవైపు చరిత మాట్లాడుతూ టీడీపీలో శాశ్వత సభ్యత్వం తీసుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. మొదటి నుంచి తమ కుటుంబం తెలుగుదేశం పార్టీ నిస్వార్థంగా పని చేస్తున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం సుబ్రమణ్యం, రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి శ్రీనివాస చౌదరి, నరేంద్ర చౌదరి, హేమంత్ గౌడ్, వాల్మీకి అంజి, రాంప్రసాద్, మనోహర్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు అన్నదానం పునఃప్రారంభించిన బండారు లీలావతి

**- బండారు కుటుంబం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి అన్నదాన కార్యక్రమం చేపట్టారని టిడిపి సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతినెల గర్భిణి మహిలు మరియు బాలింతల కోసం దాతల ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారంతో అన్నదాన నిర్వహిస్తుండే వారని తెలియజేశారు. గత కొద్ది నెలల నుండి ఈ అన్నదాన కార్యక్రమం మరుగున పడిందని తెలియజేశారు.ఈ విషయాన్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ,సీనియర్ నాయకురాలు బండారు లీలావతి దృష్టికి తీసుకెళ్ళగా వారు స్పందించి అన్నదాన కార్యక్రమం పునః ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు.మొదటి నెల దాతగా నిలిచిన బండారు లీలావతికి ప్రత్యేక కృతజతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ చంద్రకళ,టిడిపి నాయకులు శివపురం ఎర్రిస్వామి యాదవ్ ,టైలర్ ఇస్మాయిల్ ,బోయ విజయ్ ,మొండిపోగుల ఎర్రిస్వామి,డీలర్లు శివ యాదవ్ ,సత్యనారాయణ రాయల్ ,ఏఎన్ఎం తిరుపాలమ్మ, దివ్య, మండల ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం..

**- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.. జనసేన నాయకులు సంపత్ కుమార్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వడ్డెర జాతి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని.. ఈ నిర్ణయాన్ని వడ్డెర్లందరూ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జనసేన నాయకులు సంపత్ కుమార్ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యంలో వణుకు పుట్టించిన రేనాటి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న జయంతిని అధికారి కంగా నిర్వహించాలని జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వడ్డెర్ల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అన్ని రంగాల్లో వడ్డెర్లకు ప్రాధాన్యత కల్పించాలని సంపత్ విజ్ఞప్తి చేశారు.



## చింతల రాయుడుని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని సంజీవ్ నగర్ 5వ రోడ్డు నందు వెలసిన శ్రీ శివ సాయి బాబా ఆలయాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. అర్చకులు బాబాకు ప్రత్యేక పూజలు జరిపి వేదమంత్రాలతో జేసీ ని ఆశీర్వదించారు. అనంతరం ఆయన కు ప్రసాదాలు అందజేశారు. అనంతరం చింతల వెంకటరమణ స్వామి ఆలయాన్ని సందర్శించారు.చింతల వెంకటరమణ స్వామి, పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. స్వామివార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి జేసీ ఆశీర్వదించారు. అలాగే వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించడం కోసం ఉత్తర ద్వారం లో స్వామి దర్శించడం కోసం చేస్తున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి సమస్యలు ఎదురుకోకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వి. రవీంద్రారెడ్డి, సూర్యముని, ఆలయ కమిటీ సభ్యులు దామోదర్ నాయుడు, చందు, పరిశే చంద్రశేఖర్ , పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి..

**– జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు రమావత్ చందు నాయక్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దళితులపై అతి దారుణంగా దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు రమావత్ చందు నాయక్ డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా నగిరి నియోజకవర్గం తడుపుపేట గ్రామ దళితులపై ముకుమ్మడిగా జరిగిన దాడిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. దళితులపై దాడులు నిత్య కృత్యమవుతున్న ప్రభుత్వాలు చేష్టలుడికి చూస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే దళితులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని చందు నాయక్ డిమాండ్ చేశారు.

**తిరుమల ఘటన మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి..**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి టిటిడిలో శాశ్విత ఉద్యోగాన్ని ఇవ్వాలని, అలాగే గాయపడిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేషియా మెరుగైన వైద్యం అందించాలని చందు నాయక్ డిమాండ్ చేశారు.

# మంచినీరు, పారిశుధ్యంపై నిఘా పెంచండి

**– అధికారుల ఆదేశించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: మంచినీరు పారిశుధ్యం పై ప్రత్యేక నిగా పెంచాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి మండల పరిధిలోని గన్నె వారి పల్లి కాలనీ పంచాయతీలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. దీంతో స్థానికులు పారిశుధ్యం, మంచినీటి సరఫరాపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో ఆయన మంచినీటి సమస్య పరిష్కరించడం కోసం ఎలాంటి కార్యాచరణ అవసరము అడిగి తెలుసుకున్నారు. అధికారులు మాట్లాడుతూ మంచినీటి సరపరా ప్రతిరోజు చేయడానికి, నీటి సామర్థ్యం తక్కువ సమయంలో పంపింగ్ పెంచడానికి అధునాతనమైన మోటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తక్షణమే ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా ప్రతిరోజు సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అలాగే పారిశుధ్య సమస్య కు స్వస్తి పలకడానికి ద్రవ వ్యర్థాలను డ్రైన్లు వెళ్లే విధంగా, చెత్త సేకరణలో ప్రతిరోజు సాలీడు ఘన వ్యర్థాలను పోయే విధంగా తదుపరి కార్యాచరణ కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రజా సమస్య పరిష్కారం మన బాధ్యత అంటూ అధికారుల కు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింబిలి వెంకటరమణ, డిఈ రాజగోపాల్ రెడ్డి, ఏఈ ప్రసాద్ రెడ్డి, ఈవో ఆర్డీ వెంకటేశ్వర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీని రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ

# త్వరలో అందుబాటులోకి తెస్తాం

**– ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



గార్లదిన్నె మేజర్ న్యూస్ మండలం కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెస్సింగ్ సొసైటీ తరపున జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చీని రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,రాష్ట్ర ఫుడ్ ప్రాసెస్సింగ్ సొసైటీ అధికారి శేఖర్ బాబు , జిల్లా హార్టీ కల్చరల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర 800 కి.మీ. చేరుకున్న సందర్భంగా చీని రైతులకు ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ ఏర్పాటు కొరకు శ్రీ నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఈ విషయమై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రివర్యులు నారా లోకేష్ సమావేశాల్లో చర్చించినారు. గత అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ గారికి చీని ప్రాసెస్సింగ్ యూనిట్ కొరకు వినతిపత్రం అందజేసిన విషయం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గుర్తు చేశారు. ప్రాసెస్సింగ్ యూనిట్ ఏర్పాటు కొరకు రాష్ట్ర అధికారి శేఖర్ గారు పేర్కొన్నట్లు 5 ఎకరాల భూమి సేకరణ చేస్తే, 3.5 కోట్ల రూపాయలతో వెంటనే ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్ పనులను ప్రారంభిస్తామని తెలిపినందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. 6 నెలల కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ , రైతు సంక్షేమానికి, అభివృద్ధి కోసం పని చేస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ ఈ ర్రమ్మ , ఎంపీడీవో యోగానంద రెడ్డి , వ్యవసాయ అధికారి సోమశేఖర్ , గేట్ కృష్ణారెడ్డి , ఎంపీ ఆర్ డ్యామ్ నాయకట సంఘం అధ్యక్షుడు నాయుడు, మండల కన్వీనర్ పాండు,చల్ల నాగరాజు సామల మధు , బాలకృష్ణ బుదేడు ఎంపీటీసీ విశ్వనాథ్ , తదితరులు పాల్గొన్నారు.

